సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 2, ఏప్రిల్ 2025 8 పేజీలు


# కార్మికుల సొంతింటి కల నెరవేర్చండి

- కోర్ట్ రోడ్డు, త్రిమాత టెంపుల్ రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరించండి
- 17 కమ్యూనిటీహాళ్ళ నిర్మాణానికి స్థలాలు కేటాయించాలి
- వీకే ఉపరితల గని సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని
- సింగరేణి ప్రధాన కార్యాలయంలో సంస్థ సిఏండి బలరాంతో భేటీ ఐన ఎమ్మెల్యే



2లో



# శ్రీరామనవమి ఏర్పాట్లు త్వరితగతిగా పూర్తి చేయాలి

- స్వామి వారి కళ్యాణానికి సమయం లేదు
- అధికారుల సమన్వయంతో పనిచేయాలి
- అధికారుల నిర్లక్ష్యం వీడాలి
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- ఈ నెల 6న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించబోయే భద్రాద్రి రాముని కళ్యాణం నేపథ్యంలో వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని భద్రాద్రిలో మొట్టమొదటిసారిగా పాగ్ మిస్ట్ ఏర్పాటు చేసి భక్తులను ఉక్కపోత ఇబ్బందులు లేకుండ భక్తులు కళ్యాణాన్ని తిలకించే విధముగా చల్లని వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ జితేష్ విపాటిల్ తెలిపారు. మంగళవారం భద్రాద్రిలో స్వామి వారి కళ్యాణం నిర్వహించు మిథిల స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసికలెక్టర్ పరిశీలించారు. స్వామి వారి కళ్యాణం భక్తులకు డైరెక్ట్‌గా కనిపించే విధముగా ప్రదేశాలను సెక్టార్లవారీగా ఏ విధంగా ఏర్పాట్లు చేయాలో అధికారులకు వివరించారు.

వివరాలు 2 లో..

# తాగునీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టండి

- ప్రతిపాదనలో ఉన్న నీటి పథకాలను సత్వరమే పూర్తి చేయాలి
- మంచినీటి సమస్య పరిష్కారానికి నిధుల కొరత లేకుండా చూస్తా
- నీటి సమస్యపై ప్రజలు నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదు
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- అధికారులతో సమీక్ష నిర్వహించిన కూనంనేని



కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- వేసవి ఎండలు తీవ్రరూపం దాలుస్తున్న పరిస్థితిలో గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో తాగు నీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. మంగళ వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్, పబ్లిక్ హెల్త్, భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్, గ్రిడ్ అధికారులతో సమీక్షా నిర్వహించారు.

2లో



# సన్న బియ్యం పంపిణీ

- రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుంది
- సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం
- త్వరలో 10 లక్షల రేషన్ కార్డులు
- ప్రభుత్వంపై ప్రతిపక్షాల అసత్య ప్రచారం
- లబ్ధిదారుల తిప్పి కొట్టాలి
- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం పై, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అమలుపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని వారికి చంప చెల్లుమనిపించేలా లబ్ధిదారులు దీటుగా సమాధానం చెప్పాలని సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పెనుపల్లి మండలం ముత్తగూడెం, గణేష్ పాడు గ్రామంలోని రేషన్ షాపుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో

2లో

# భద్రాచలం ఐటీడీఏ గిరిజన మ్యూజియంను సందర్శించిన కలెక్టర్



2లో

# సంక్షేమ పథకాల్లో 'సన్నబియ్యం' కీలకం



2లో





8లో

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం

సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి

# చోరీ నిందుతుడు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

ఇన్స్‌పెక్టర్ ఉదయ్ కుమార్



2లో

## సద్గురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన కొప్పురావురి భాస్కర్



**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)–** పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన మంగళవారం సద్గురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని సద్గురు ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ హరిహర క్షేత్రం ఆలయ నిర్మాణ కర్త కొప్పురావురి భాస్కర్ ప్రారంభించారు. ఇల్లందు పట్టణ సిఐ బత్తుల సత్యనారాయణ సద్గురు చిత్రపటాలకు కొబ్బరికాయ కొట్టి మాట్లాడారు. సద్గురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చల్లటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఒక మంచి కార్యక్రమం అని అన్నారు. ముదురుతున్న ఎండల దృష్ట్యా పట్టణానికి వచ్చే గ్రామీణ ప్రజలకు పనులపై బజారుకు వచ్చే పట్టణ వాసులకు ప్రజల దాహార్తిని తీర్చేందుకై సకాలంలో చల్లని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం హర్షనియమన్నారు. మూడు నెలలగా ఉంచే ఈ టెంట్ ను తీసేయకుండా ఉంచాలని సద్గురు ఫౌండేషన్ సభ్యులు కోరగా అందుకు సిఐ బత్తుల సత్యనారాయణ అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై భూక్య సూర్యం, సహారా భాస్కర్,చారు గుండ్ల సుబ్బారావు, కటకం బాలకృష్ణ, ఈశ్వర్, పసుమర్తి వాసు, టైలర్ రాజేష్, టైలర్ కాటారపు సత్యనారాయణ, మామిడాల భాస్కర్,పుష్ప, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఏర్పాట్లు త్వరతిగతిగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలకు వివిఐపి, విఐపి లతోపాటు దేశ విదేశాల నుండి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వేసవికాలంలో భక్తులు ఇబ్బందులు పడకుండా ప్రశాంతంగా కళ్యాణం, పట్టాభిషేకం వీక్షించడానికి మిథిలా స్టేడియంలోని సౌకర్యాలు ఈనెల 5వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. మంచినీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ వైటిసి, స్వచ్ఛంద సంస్థల ద్వారా భద్రాచలంలోని స్వామివారి కల్యాణ మండపంతో పాటు ముఖ్య కూడళ్ళలో వాలంటీర్స్ ద్వారా అందించడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని, భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశామని, శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, భద్రాచలం పట్టణంలో గోదావరి ఘాటు దగ్గర, టౌన్ పాయింట్లలో టాయిలెట్లు ఏర్పాటు చేశామని, భక్తులు సెద తీరడానికి అన్నిచోట్ల టెంట్లు, చలువ పందిళ్లు నిర్మాణం చేపట్టామని, పంచాయతీ సిబ్బంది చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా అన్నిచోట్ల సిబ్బందిని అందుబాటులో ఉంచామని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరికి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి దర్శనాన్ని చేసుకొని తీర్థ ప్రసాదాలు అందుకొని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకునే విధంగా అధికారులు వారి గవ్వ స్థానాలకు చేరుకునే విధముగా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి,తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మయ్య, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏవో గన్యా, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టండి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రతిపాదనలో ఉన్న మంచినీటి పథకాలు, బోర్లు, పైప్ లైన్లను తక్షణమే పూర్తి చేసి ప్రజలు అందుబాటులోకి తేవాలని, మరమ్మతులకు గురైన బోర్లు, పైప్ లైన్లను, మంచినీటి ట్యాంకులకు తక్షణమే మరమత్తులు చేయాలనీ ఆదేశించారు. ఎక్కడ తాగునీటి సమస్య ఉన్నా అధికారులు స్పందించి పరిస్కారానికి చర్యలు తీసుకోవాలని, తాగునీటి సమస్య పరిస్కారానికి కావాల్సిన నిధులు కేటాయించే విషయంలో తొలి ప్రాధాన్యత ఇస్తానని, ఎన్ని నిధులైనా కేటాయించేందుకు వెనుకాడేది లేదన్నారు. నీటి సమస్య పరిస్కారంకోసం నియోజకవర్గానికి మంజూరైన రూ. 1. 90కోట్ల నిధులకు సంబంధించిన పనులు తక్షణమే ప్రారంభించాలని త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు. నీటి పథకాలకు కావాల్సిన నిధుల ప్రతిపాదనలు తక్షణమీ అందించాలని సూచించారు. మంచినీటి సమస్యపై ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందినా అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని, విధులపట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ సుజాత, పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ డ్ ఈ సాయి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఎస్ డీ ఈ శివయ్య, మున్సిపల్ డి ఈ రవి కుమార్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సొంతింటి కల నెరవేర్చండి

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)–** సింగరేణి సంస్థ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల సొంతింటి కల నెరవేర్చేవిదంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా సంస్థకు సేవ చేసి పదవి విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను పూర్తిస్థాయిలో కేటాయించి గృహవసతి కల్పించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కోరారు. మంగళవారం సంస్థ ప్రధాల కార్యాలయంలో సిఎండితో సమావేశమై కార్మికులు, మాజీ కార్మిక కుటుంబాలు, కోల్ బెల్ట్ ప్రాంతాల సంబందించిన పలు అంశాలను అయన దృష్టికి తీసుకెళ్లారు. తన ప్రతిపాదనలను లేఖల రూపంలో అధికారికి అందించారు. మూడుగంటలపాటు సుదీర్ఘంగా చర్చించిన అనంతరం కూనంనేని మాట్లాడుతూ సంస్థలో పనిచేసి పదవి విరమణ పొందిన కార్మికులకు నిలువ నీడలేని పరిస్థితులు నెలకొంటున్నాయని, కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేస్తామని గతంలో ఐటీయూసీతో జరిగిన ఒప్పందాన్ని సిఎండి చేశామన్నారు. కార్మికులు పదవి విరమణ పొందిన అనంతరం వారు నివసిస్తున్న క్వార్టర్లను వారికి కేటాయించి యాజమాన్య హక్కు కల్పించాలని కోరామని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం ఉన్న రోడ్డు బొగ్గు లారీల రాకపోకల వాళ్ళ పూర్తిగా శిధిలమైందని, తరచు ప్రమాదాలు చోటుచుకుంటున్నందున ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించి, డివైడర్తోపాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలనీ అదేవిధంగా బస్టాండు సెంటర్ నుంచి త్రిమాత టెంపుల్ వరకు ఉన్న రోడ్డును కూడా విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేసే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో 17 కమ్యూనిటీ హాళ్లు నిర్మించేందుకు ప్రతిపాదించామని అందుకు కావాల్సిన స్థలాలని యాజమాన్యం కేటాయించాలని, కొత్తగూడెం, రామవరం ప్రాంతాల్లోని కమ్యూనిటీ హాళ్లను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనీ కోరామన్నారు. ఎంజి రోడ్డులోని సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్సును ఆధునిక పద్దతిలో నిర్మాణం చేయాలనీ, ఇక్కడి ప్రజల అవసరాల దృష్ట్యా సంస్థ ఆధ్వర్యంలో మల్టిప్లెక్సు నిర్మాణం చేపట్టాలని కోరామన్నారు. త్వరలో ప్రారంభం కానున్న వికె ఉపరితల గని నిర్వహణను సంగరేణి యాజమాన్యమే చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రేవేటు సంస్థలకు అప్పగిస్తే అడ్డుకుంటామని సిఎండికి తెలిపామన్నారు. తమ ప్రతిపాదనలపై సిఎండి సానుకూలంగా స్పందించారని, త్వరలో వీటి అమలుకు యాజమాన్యం చర్యలు చేపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ ప్రధాన కార్యదర్శి కె రాజ్ కుమార్, నాయకులు కె సారయ్య, వట్టికొండ మల్లికార్జున్ రావు, ఎస్‌వి రమణమూర్తి, సందెబోయిన శ్రీనివాస్, సింగరేణి డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్లు రాధాకృష్ణ, రాజేశ్వర్ రావు, సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీ







మొదటి పేజీ తరువాయి

ఒకటైన పేదవాడికి చౌక ధరల దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే రాగమయి సోమవారం ఘనంగా ప్రారంభించారు. పెనుబల్లి మండలంలో మొత్తం 28 రేషన్ షాపులకు గాను 17,132 రేషన్ కార్డులకు 6,636 మంది లబ్ధిదారులు ఉన్నారు. జిల్లావ్యాప్తంగా 748 రేషన్ షాపులకు 7,200 మెట్రిక్ టన్నులు సన్న బియ్యాన్ని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మ్యెల్యే రాఘమయి మాట్లాడుతూ.... రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే మాజీ సీఎం జనార్దన్ రెడ్డి మొదటగా ఆలోచన చేశారని తర్వాత ప్రభుత్వాలు రేషన్ బియ్యం పథకాలను ప్రవేశపెట్టి కొనసాగించాయని తెలిపారు. 10 లక్షల రేషన్ కార్డులు త్వరలో రాబోతున్నాయని రాష్ట్రంలో మొత్తం 90 లక్షల రేషన్ కార్డులకు సుమారు రూ. 8 వేల కోట్ల రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ఖజానాపై భారం అనుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రైతుల గురించి ఆలోచన చేయని గత ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు ప్రతిపక్ష నాయకులు చేస్తున్నారని లబ్ధిదారులే వారికి సమాధానం చెప్పాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రాజు యువ వికాసం ద్వారా 5 లక్షల మందికి రుణాలు ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మీద భారం పడ్డ వెనకాడకుండా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. రేషన్ బియ్యం పక్కదారి మరల కుండా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు రేషన్ షాపుల వద్ద రేషన్ బియ్యం సరఫరాని పర్యవేక్షించాలని సూచించారు. ధనిక, పేద అనే వర్గం లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఒకే రకమైన బియ్యం తినాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. సన్న బియ్యం పంపిణి పట్ల పెనుబల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ కే. చందన్ కుమార్, ఎంపీడీవో అన్నపూర్ణ, డిటిసిఎస్ సిహెచ్ సత్యనారాయణ, సిఎస్ సి ఐ వి. నరేష్, ఆర్ ఐ జగదీష్, ఎస్సై కే. వెంకటేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, గూడూరు మాధవరెడ్డి, చీకటి రామారావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, భాగం నీరజ, రాజు బోయిన కోటేశ్వరావు, అలుగోజు చిన్నస్వామి, బాపిరెడ్డి, షేక్ కరిముల్లా, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, భూక్య ప్రసాద్, వంకాయలపాటి పవన్ కుమార్, దూదిపాళ్ల ప్రసాద్, వంగా దామోదర్, కర్రి కమలాకర్, శీలం వెంకటేశ్వర్ రెడ్డి, మిట్టపల్లి కిరణ్ కుమార్, వేముల కృష్ణారావు, దొంతు మాధవరావు, కావిడి శ్రీను, కావిటి సత్యనారాయణ, వంగ నిరంజన్, గోదా రాములు, ఇజ్జి గాని నాగయ్య, చిట్టి మోతు నాగేశ్వరావు, కేలోతు సురేష్ నాయక్, మల్లెల రాజా, గోదా చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీ నిందుతుడు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు : ఇన్స్‌పెక్టర్ ఉదయ్ కుమార్



**ఖమ్మం సూర్య :** జల్సాలకు అలవాటుపడి ఇంటి దొంగతనాలు, బైక్ దొంగతనాలు చేస్తూ నేరాల బాట పట్టిన భద్రాచలం ప్రాంతానికి చెందిన అలవాటు పడిన నిందుతుడు కోడి శేఖర్ఏ జంపన్న ను ఖమ్మం వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిట్లు ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. ఈరోజు ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంచాక్షరీ కాలనీ,వెలుగుమట్ల ప్రాంతంలో నిందుతుడు వున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. విచారణలో నగరంలోని ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్, ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ల పరిధిలో మరో నిందుతుడితో కలసి తొమ్మిది దొంగతనాలు పాల్పడినట్లు నిందుతుడు తెలిపినట్లు వివరించారు. నిందుతుడు నుంచి 10 గ్రాముల బంగారు ఆభరణం, 04 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో నిందుతుడు పరారీ వున్నట్లు తెలిపారు. నిందుతుడిని పట్టుకోవడం కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుల్ హరికృష్ణ, బోరయ్య లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టౌన్ ఏసీపీ రమణమూర్తి అభినందించారు.

# హెచ్‌సియూ భూముల వేలాన్ని తక్షణం విరమించుకోవాలి





### భూముల పరిరక్షణకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతునిస్తుంది

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్

**కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్) -** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని తక్షణం విరమించుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ డిమాండ్ చేసారు. మంగళవారం రాఘవేందర్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని అంబేద్కర్ విగ్రహం దగ్గర కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినూత్న రీతిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం కాంగ్రెస్ ఎజెండాగా మారిందని విమర్శించారు. 400 ఎకరాల భూమిని ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైందని దీనితో యూనివర్సిటీలో జీవవైవిధ్యం దెబ్బ తినే ప్రమాదం ఉందన్నారు. అడవిని చదును చేయడాన్ని ఖండించి ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాలపై ప్రభుత్వం అణిచివేతకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. యూనివర్సిటీ భూముల్లో అర్థరాత్రి అక్రమంగా ప్రవేశించి జెసిబిలతో అడవిని చదును చేయడాన్ని ఖండిస్తున్నా మన్నారు. హెచ్‌సియూ భూముల పరిరక్షణకు, విద్యార్థి సంఘాలు చేస్తున్న ఆందోళనకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాధావత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, రుక్మందర్ బండారి, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజి ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకేఎస్ నాయకులు కూసాని వీరభద్రం, మాజీ సర్పంచ్ ఆంగోత్ మోతి, సాగర్, రజాక్, మాజీ ఉపసర్పంచ్ దుర్గేష్, టిఆర్ఎస్‌వి నియోజకవర్గ నాయకులు బత్తుల మధుచంద్, బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ ( సంపు), నవతన్, నాగబాబు, రాజేంద్రప్రసాద్, కన్నె, జానీ, తాండ్ర శ్రీను, కరాటే శ్రీను, వినోద్, పిల్లి కుమార్, బాచి, రేగళ్ల పూర్ణ, బొమ్మిడి రమాకాంత్, బొందుగల శ్రీధర్, దుంపల ఓం ప్రకాష్, ఇక్బాల్, కొయ్యడ శ్రీను, అవునూరి చంద్రయ్య, కాజా, షరీఫ్, మహిళా నాయకురాలు మంజుల, సింధు తపస్వి, భూక్య వీరన్న, రెడ్డి బ్రదర్స్, శేఖర్, కంచర్ల రామారావు, లచ్చిరాం, వెంకన్న, నక్క మధు, శ్రీను, సురేష్, పొదిలి చిన్న, నవభారత్ ఆనంద్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# సంక్షేమ పథకాల్లో 'సన్నబియ్యం' కీలకం





### ప్రభుత్వ ప్రతిష్టను పెంచనున్న సన్నబియ్యం పథకం

### అవినీతి, అక్రమాలకు తావులేకుండా పథకం కొనసాగించాలి

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

### 'సన్న బియ్యం పంపిణీ'పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చుంచుపల్లి/సుజాతనగర్ సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో సన్న బియ్యం పంపిణి పథకం కీలకంగా మారనుందని, పేద కుటుంబాల ఆకలితీర్చే ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసమేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.పట్టణంలోని 28వ వార్డు రామాటాకీస్ ఏరియా, చుంచుపల్లి మండలంలోని రాంనగర్, సుజాతనగర్‌లలో రేషన్ షాపుల్లో సన్నబియ్యం పథకాన్ని మంగళవారం కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. గత పాలకుల సన్న బియ్యం పథకం అమలు ప్రకటనకు పరిమితమైందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలకుఈ పథకం ఆదర్శమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి, పోషకాహార భద్రతకు ఈ పథకం దోహదపడుతుందని, ఈ పంపిణీ కార్యక్రమాన్ని పేదవర్గాల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకాన్ని ఎలాంటి అవినీతి, అక్రమాలకూ తావులేకుండా పకడ్బందీగా కొనసాగించాలని, సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. పేదల బియ్యం పక్కదారి పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ నాగసీతారాములు, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి రుక్మిణీదేవి, సివిల్ సప్లైస్ డిఎం త్రినాథ్, సీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, శిరీష, డిటి మహేష్, స్థానికులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, భాగం మహేశ్వర్ రావు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, సుధాకర్, దుర్గ, యాలాద్రి, యాకుబ్, యాసిన్, వేణు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్



**బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) -** భవన నిర్మాణ కార్మిక సంఘం, పెయింటింగ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మిక సంఘం పెయింటర్స్ యూనియన్ సమావేశం బూర్గంపాడు మండలం సారపాక సుందరయ్య నగర్‌లో సిఐటియు ఆఫీసులో ఎస్, శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షే మ బోర్డు నుండి కార్మికులకు రావాల్సిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ఆయన అన్నారు. వందల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని,మరణించిన వారికి కుటుంబాలకు,పెండ్లి కానప్పు ఇతర ప్రమాదంలో జరిగిన వారికి పెట్టుకున్న అప్లికేష న్ల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని ఆయన అన్నారు.కార్మికులకు నెలలు తరబడి ఇన్సూరెన్స్ నగదు రావడం లేదనిఆయన అన్నారు. కార్మికులకు 60 సంవత్సరాలు నిండిన వారికి లేబర్ ఇన్సూరెన్స్ బోర్డు నుండి నెలకు పదివేల రూపాయలు పింఛను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.భవననిర్మాణ కార్మికులకు అడ్డ ఏర్పాటు సెంటర్ చేయాలని ఆయన అన్నారు.రోడ్ల పైనే కార్మికులు ఉండటం వల్ల ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు.ఈ కార్య క్రమంలో సిఐటియు మండల బాధ్యులు పాండ వుల రామనాథం, మండల కార్యదర్శి వై.అప్పా రావు, కోశాధికారి తోట మల్లయ్య,సిహెచ్ రమ ణయ్య, నూనె ఎంకన్న ,బిక్ హనుమ, శ్రీను, పెరికి స్వామి, వీరయ్య, ప్రేమ్ చందు, తదిత రులు పాల్గొన్నారు.

# సీతారామచంద్రస్వామి దేవాలయం సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల కార్యదర్శి



**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)-** మండలం పరిధిలో మొండికుంటలోని సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల కార్యదర్శి మేకల అశోక్ కుమార్ సతీ సమేతంగా మంగళవారం సందర్శించారు. అనంతరం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మర్రి మల్లారెడ్డి ఎన్నికల కార్యదర్శి దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాసరబాద శ్రీను, కొల్లు మల్లారెడ్డి, మేడవరపు సుధీర్, పాటి మన్మథ రెడ్డి, రామగిరి భాస్కర్, యంగలి భిక్షం రెడ్డి, రణబోతుల రామిరెడ్డి, ఎడ్ల ప్రతాపరెడ్డి, తోట రాములు,పాటి వెంకటరెడ్డి,, బొడ్డోజు రామాచారి, పసుల లింగయ్య,కుందూరు శ్రీనివాస రెడ్డి,పగడాల రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిటీ రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని రేగులతండా, దాసుతండ బీటీ రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ప్రారంభించారు. ఏడాదిన్నర కాలంగా నిర్మాణంలో ఉన్న రేగులతండ,దాసుతండా బీటీ వేయాలని పలుమార్లు రహదారిపై బైఠాయించి, మండలంలో పర్యటనకు వచ్చిన కలెక్టర్ అడ్డగించి ఆందోళనలు చేశారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక చొరవ తీసుకుని నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రెడ్యా నాయక్, సొసైటీ డైరెక్టర్ బాలాజీ నాయక్, తండా నాయకులు నామానాయక్, మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయండి

### మండల బిఆర్ఎస్ నాయకులు..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-** ఎన్నికల్లో 6 గ్యారెంటీ ల పేరుతో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు పై కేసు నమోదు చేయాలని మండల బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం వారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి ముఖ్యమంత్రి అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, అప్పటి సీఎల్పీ లీడర్ ఇప్పటి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల్లో గెలిస్తే 6 గ్యారంటీలోని 13 అంశాలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తానని కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను వారు సంతకాలు చేసి ప్రజలకు పంపిణీ చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 15 నెలలు గడుస్తున్నా ఆరు గ్యారెంటీలను అదిగో ఇదిగో అమలు చేస్తామంటూ డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారన్నారు. అసెంబ్లీ సాక్షిగా తులం బంగారం ఇవ్వలేము, కొత్త పెన్షన్ ఇవ్వలేము, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేము, రైతు రుణమాఫీ అయిపోయింది అని తేల్చి చెప్పేశారని, పేద ప్రజలు , రైతులు, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కొత్తూరు వెంకటేశ్వరావు, భారత రాంబాబు, పానుగంటి రాఘవులు, పెద్దగౌండ్ల పుల్లారావు, చల్లా రాంబాబు, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, నాగరాజు, పాషా , వస్రం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేపల దొంగలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)** - గత కొన్ని ఏళ్లుగా తన చెరువులోని చాపలు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకొని పోతున్నారని వెంటనే వారిని పట్టుకుని చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో రైతు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన బానోతు రంగాకు రావికంపాడు దుబ్బతండాల గ్రామాల మధ్యలో అతని సొంత భూమిలో చేపల చెరువును తొవ్వించి అందులో చేపల పెంపకం చేస్తున్నాడు. గత కొన్ని ఏళ్లుగా గుర్తు తెలియని వ్యక్తులు చేపలను ఎత్తుకెళ్తున్నారు. ఇది గమనించిన రైతు రంగ ఆదివారం రాత్రి కాపు కాయగా కొంతమంది వ్యక్తులు చాపలు పట్టుకుని వెళ్తున్నారు. అది గమనించి వెంటపడగా చేపలు, వలలను, అక్కడే వదిలేసి దుండగులు పారిపోయారు. ఇదే విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

## మండల కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ







**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో మంగళవారం అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గత కొన్నేళ్లుగా సమస్యగా ఉన్న నెమలి పేట కాలనీ వద్ద రూ 10 లక్షల వ్యాయంతో నిర్మించనున్న కల్వర్టుకు శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక జిసిసి కార్యాలయం వద్ద రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ దిశలోనే సన్న బియ్యం కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉచిత కరెంట్, ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500లకే గ్యాస్ సిలిండర్, త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళు వంటి మహత్తరమైన కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకొని ప్రజల సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు ఈ. కార్యక్రమంలో తొలుత నెమలి పేట కాలనీ గిరిజన మహిళలు పూల మాలలు వేసి పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇన్చార్జి తహసిల్దార్ వాణి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతారావు, మండల కాంగ్రెస్ నాయకులు రావు గంగాధరరావు, చెన్న శెట్టి యుగంధర్,పగడాల రాంబాబు, ఎర్ర గొర్ల రాధాకృష్ణ (రాదయ్య ) మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలీ పాషా, పట్టణ యువజన నాయకుడు చామర్తి గోపి శాస్త్రి,చిన్న శెట్టి గోపి, పసుమర్తి పెద్దబాబు,తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఐటీడీఏ గిరిజన మ్యూజియంను సందర్శించిన కలెక్టర్





**భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్ )–** ఈనెల 6న జరగనున్న భద్రాద్రి రాముని కళ్యాణం చూడడానికి వచ్చిన భక్తులు ఆదివాసి గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు పాతకాలపు కట్టుబాట్లు వారి జీవన శైలి తెలుసుకొనే విధంగా భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజన మ్యూజియంను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్‌తో కలిసి కలెక్టర్ జితేష్ వి పాటిల్ మ్యూజియంను సందర్శించారు. మ్యూజియంలో ఏర్పాటుచేసిన గిరిజన సాంస్కృతిక సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కల్చర్కు సంబంధించిన కళాఖండాలను పెయింటింగ్ చిత్రాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తాతల కాలం నాటి పాత తరం గిరిజనుల ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, అడవులనే నమ్ముకొని జీవించిన విధివిధానాలను నేటి గిరిజన యువత అవగాహన కల్పించుకొని ఆచరించే విధంగా మ్యూజియంలో పొందుపరిచిన ప్రతి కళాఖండాలు చూపరులకు ఆకట్టుకునే విధంగా ఉన్నాయని అన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఖండాంతరాలకు తెలిసే విధంగా గిరిజన మ్యూజియమును శ్రీరామనవమి రోజున ప్రారంభిస్తున్నామని, శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులు మ్యూజియం కూడా సందర్శించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ సందర్శకులకు ఆకట్టుకునేలా మ్యూజియంలోని ప్రతి కళాఖండాలను చూపరులకు ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేశామని, గిరిజనుల సాంస్కృతికి సాంప్రదాయాలు, గిరిజనులు వేటాడే పద్ధతి, వారి జీవన విధానాలు, పల్లె ప్రాంతాలలో పంచాయతీలకు సంబంధించిన రచ్చబండ, గిరిజన తెగలకు సంబంధించిన దేవతామూర్తులను, పూజా విధానం, పాతకాలపు ఇండ్లు, వారి ఆయుధాలు అన్ని మ్యూజియంలో పొందుపరిచామని, కళలకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను కూడా ఏర్పాటు చేశామని, మ్యూజియం సందర్శించడానికి వచ్చే పర్యాటకుల కొరకు చిన్నపిల్లలకు బోటింగ్ సౌకర్యం కల్పించామని, చిన్నపిల్లలు ఆడుకునే క్రీడా స్థలంతో పాటు సందర్శకులు ఆదివాసి గిరిజనుల వంటకాలు చవి చూడడానికి స్టాల్స్ ఏర్పాటు చేశామని, మ్యూజియం సందర్శించిన పర్యాటకులు సేద తీరడానికి పార్కును కూడా సిద్ధం చేశామని, ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను టూరిజం స్పాట్ గా చేయడానికి అన్ని హంగులతో మ్యూజియంను సర్వ సుందరంగా విద్యుత్ కాంతులతో అలంకరించామని, సందర్శకులు తప్పకుండా ఈ మ్యూజియంను సందర్శించి ఆదివాసి గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవడంతో పాటు ఎటువంటి కల్తీ లేని గిరిజనుల వంటకాలను తనివి తీర చవి చూసి సంతోషంగా వెళ్లే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, తాసిల్దార్ శ్రీనివాస్, ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** పేద ప్రజలు దొడ్డు బియ్యం తినలేక షాపుల్లో అమ్ముకుంటున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని నేడు రాష్ట్రమంతటా రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యాన్ని పంపిణీ చేశారని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ రేషన్ షాప్ నెంబర్ 45లో మంగళవారం ఎమ్మెల్యే కోరం చేతుల మీద ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమేనని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పేద ప్రజలకు ఇష్టమైన సన్నబియ్యాన్ని కడుపునిండా తినేలా కాంగ్రెస్ పేదల ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, కాకాటి భార్గవ్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఉల్లింగ సతీష్, జాఫర్, ఎర్రసంగి వెంకన్న, మాజీకౌన్సిలర్ మొగిలి లక్ష్మి, సైదా మియా, వెంకన్న, లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

## భద్రాచలంలో హీరో రోషన్ సందడి



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో కోర్ట్ సినిమా హీరో రోషన్ సంధడి చేసారు.. తన స్వస్థలం భద్రాచలం కావటంతో ఈరోజు తనకి అత్యంత ఆప్తులు ,తనకి డ్యాన్స్ లో ఓనమాలు నేర్పించిన ప్రస్తుత హెచ్ ఎం టివి రిపోర్టర్, సినిమా కొరియోగ్రాఫర్ రాజేష్ తమ్మళ్ల కుటుంబాన్ని కలిసి చిననాటి స్మృతులను నెమరువేసుకున్నాడు. ఈ సందర్భంగా రాజేష్ దంపతులు హీరో రోషన్‌ని అభినందిస్తు జ్ఞాపికని అందజేసారు. ధీనితోపాటు హీరో రోషన్ తన బంధువులను,ఫ్రెండ్స్‌ని కలిసి అంధరిని ఆప్యాయాంగా పలకరిస్తు సినిమా సక్సెస్ కి కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసాడు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణంలోని స్థానిక జగదంబ సెంటర్ లో గల ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ఫెర్టిలైజర్ షాపు వద్ద సోమవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం మాట్లాడుతూ ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ఉన్నందున ప్రజల దాహం తీర్చేందుకు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, నరేంద్రుల అను, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, కండె రమేష్, చందా భద్రం, సుబ్బారావు, దివ్వెల నాగేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్,సత్యేందర్, నాగరాజు, ఉపేందర్ నాథ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట కోర్టులో వాటర్ ఫ్రిజ్‌ను ప్రారంభించిన జడ్జి భవాని

### ఎమ్మెల్యే జారె. చిన్న శెట్టి యుగంధర్ ను సన్మానించిన జడ్జి





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** స్వర్గీయ చిన్నశెట్టి పవన్ కుమార్ జ్ఞాపకార్ధంగా ఆయన తండ్రి ప్రముఖ మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్ కోర్టుకు బహూకరించిన వాటర్ ఫ్రిజ్ ను దమ్మపేట జ్యుడీషియల్ కోర్టు జడ్జి భవాని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ మాట్లాడుతూ కోర్టు ఆవరణలో కక్ష దారుల దాహార్తిని తీర్చడానికి చిన్నంశెట్టి యుగంధర్ ఆయన కుమారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థంగా వాటర్ ఫ్రిజ్ ను బహుకరించడం సంతోషకరమని అన్నారు. ఈ క్రమంలోనే వాటర్ ఫ్రిజ్ ను బహుకరించిన యుగంధర్ ను శాలువాతో ఎమ్మెల్యే జారే, కోర్టు జడ్జి భవాని ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం కోర్టు ఆవరణలో ఉన్న పలు సమస్యలను బార్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే జారె దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు గొంది మురళి, సంధ్య, అరుణ, గద్దల అప్పారావు, తదితర న్యాయవాదులు మండల కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా మాల మహానాడు మీడియా ప్రచార కన్వీనర్‌గా పాగ యోనా ఎన్నిక

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



ఏప్రిల్ 1. ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి వర్గం నుండి ఖమ్మం జిల్లా మాల మహానాడు మీడియా ప్రచార కన్వీనర్ గా ఏకగ్రీవంగా పాగ యోనా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఖమ్మం జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా పోతురాజు కమలాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్ నీలి కండువా కప్పి నియామక పత్రం అందించారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పాటైన సభ్యులను జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య అభినం దించారు. నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా మాల మహానాడు మీడియా ప్రచార కన్వీనర్ పాగ యోనా మాట్లాడుతూ మాకు ఇచ్చిన పదవిని సంఘము కోసం అహర్నిశలు



పాటు పడతామని ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అనేక కార్యక్ర మాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ అధ్యక్షులు తలారి రాధాకృష్ణ, మాల మహానాడు జిల్లా నాయకులు కొరివి దయానంద్, నవీన్ బాబు, దోతుల వెంకన్న, కాశీమల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పేదలకు సన్నబియ్యం ప్రభుత్వ వరం

**-ఆర్థికంగా భారమైన సంక్షేమాన్ని విడేది లేదు - వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 1)పేదలకు సన్నబియ్యం పంపిణి ప్రభుత్వం ఇచ్చిన వరమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. మంగళవారం కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాలో రేషన్ షాపు ద్వారా సన్నబియ్యం పంపిణిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసినఅప్పులతో ఆర్థిక ఇబ్బందులు పడితున్నా, సంక్షేమపథకాలు ప్రభుత్వానికి భారమేన ప్రజాసంక్షేమాన్ని విడేది లేదన్నారు. ప్రజలకు ఆర్థిభారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను పెంచటమే సన్నబియ్యం పంపిణి ప్రధాన ఉద్దేశమన్నారు. పేదలు పోషకాహారం అందించాలా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణిని చేపట్టిందన్నారు. నాణ్యమైన బియ్యం పంపిణిలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పంపిణి సాగాలని కోరారు.అంతకు ముందు గ్రామంలో కాంగ్రెస్ పతకాన్ని ఎగరవేశారు.

**కోటమైసమ్మ ఆలయంలో పూజలు**

ఉసిరికాయలపల్లిలో కోటమైసమ్మతల్లి బ్రహ్మోత్సవాలను పురష్కరించుకొని వైరా ఎమ్మెల్యే అమ్మవారి దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఇల్లందు శ్రీ కాకతీయ స్కూల్, దండ రామచందర్, సామాజిక వేత జక్కుల రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్,గుగులోత్ భీముడు ,బానోత్ హీరాలాల్,అడ్డగోడ ఐలయ్య,ఆలోత్ ఈశ్వరినందరాజ్, ఒడ్డిబోయిన జగ్గయ్య, బోడ సెత్రాం,దేగల ఉపేందర్, ఎండీ.యాకూబ్ అలీ,తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కు చెల్లించుకున్న పిఆర్టీయు



**వైరాసూర్యమేజర్ న్యూస్::**

ఖమ్మం జిల్లా శాఖపిఆర్టియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పింగళి శ్రీపాల్ రెడ్డి ఘనవిజయం సాధించిన సందర్భంగా ఖమ్మం ఇందిరానగర్ వినాయకుని ఆలయం నుండి వైరా పాత శివాలయం వరకు జిల్లా అధ్యక్షులు వైవి ఆధ్వర్యంలో శ్రీపాల్ రెడ్డి గెలుపు పురస్కరించుకొని పాదయాత్ర చేయడం జరిగింది.. వారికి పిఆర్టియు వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో స్వాగత ఏర్పాట్లు చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారుఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కేతముక్కల సురేష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో పింగళి శ్రీపాల్ రెడ్డి పేరు మీద స్వామివారికి అభిషేకం చేయించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు పిఆర్టియు కుటుంబ సభ్యులందరికీ వేద ఆశీర్వచనం ఇచ్చి అందరి కుటుంబాలు చల్లగా ఉండాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి మాట్లాడుతూ చారిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా ఖమ్మం నుండి 25 కిలోమీటర్లు పాదయాత్ర చేసి మొక్కు తీర్చుకోవటం ఆనందంగా ఉందని, పిఆర్టియు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి రాబోయే ఆరు సంవత్సరాల్లో ఉపాధ్యాయులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. అనంతరం వైరా ప్రాజెక్టు అలుగుల వద్ద ఉన్న దాసాంజనేయ స్వామి వారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ చైర్మన్ చావా శ్రీనివాసరావు అందరికీ సాదర స్వాగతం పలికి ఆలయ విశిష్టతను తెలియజేశారు. వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ 40 మంది పిఆర్టియు కుటుంబ సభ్యులు జిల్లా అధ్యక్షులు వైవి ఆధ్వర్యంలో వైరా శివాలయానికి రావటం అనేది చారిత్రాత్మక విషయమని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి గారు నిత్యం అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తారని తెలియజేశారు. పిఆర్ టి యు వైరా మండల శాఖ తరపున పాదయాత్రను పరుచూరి గార్డెన్ వద్ద వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, పిఆర్టియు సీనియర్ బాధ్యులు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఎన్ జాన్, జిల్లా ఉపాధ్యక్షులు పాటి రామచంద్రయ్య, అన్నాబత్తుల రమేష్, ముదిగొండ హరిబాబు, నున్నా శ్రీనివాసరావు , పిఆర్టియు మహిళ బాధ్యులు సరిత, రూప, సునీత, పి ఆర్ టి యు శ్రేయోభిలాషులు పూరుకొండ శ్రీనివాసరావు, రామిశెట్టి శ్రీనివాసరావు గోపిశెట్టి నరసింహారావు, వెలిశెట్టి రవికుమార్ ముట్టుకుల రాజేశ్వరరావు, చెడే సుధాకర్, మహిళలు గోపిశెట్టి కృష్ణకుమారి, వెలిశెట్టి అపర్ణ, వెలిశెట్టి శారద, రామిశెట్టి కృష్ణవేణి, కాల్వ అంజలి, గోపిశెట్టి అమృత తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి,పిఆర్టియు రాష్ట్ర బాధ్యులు పుట్లూరు వెంకటేశ్వర రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయ అమృత కుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్, రాష్ట్ర బాధ్యులు వెంకట రమణ, జిల్లా ఉపాధ్యక్షులు రత్నకుమార్, కల్లూరు మండల అధ్యక్షులు పాకాల రమేష్, ఏనుకూరు మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వరరావు, ముదిగొండ మండలం అధ్యక్షులు సాంబశివరావు తల్లాడ బాధ్యులు కమలాకర్ రెడ్డి, బోబోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**- అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**మధిర సూర్య మేజర్ న్యూస్**









అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.మంగళవారం మధిర మండలం దెందుకూరు గ్రామంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత దరఖాస్తు దారులతో అదనపు కలెక్టర్ ఇంటారాక్ట్ అవుతూ, రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు పెంచిందని, అర్హులైన నిరుద్యోగ యువత పూర్తిస్థాయిలో దరఖాస్తు చేసుకొని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తు దారుని పేరు లేని పక్షంలో గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణిత గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట ఎస్సి కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండదెబ్బతో వ్యక్తి మృతి

**-ఆరెంపుల గ్రామానికి చెందిన పెరుమాళ్లపల్లి నాగేశ్వర్రావు**

**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ :**



ఎండదెబ్బతో వ్యక్తి మృతి ఆరెంపుల గ్రామానికి చెందిన పెరుమాళ్లపల్లి నాగేశ్వర్రావు అనే వ్యక్తి గాంధీ చౌక్ అడ్డలో రిక్షా తొక్కుతూ జీవనం సాగిస్తున్నాడు.గత కొద్ది రోజులుగా పెరుగుతున్న ఎండలకు తాళలేక పి ఎస్ ఆర్ రోడ్లో కిరాయికి వెళ్తూ ఉండగా స్పృహ తప్పి పడిపోయాడు అంతలోనే హార్ట్ ఎటాక్ రావడంతో కొద్దిసేపటికి తుది శ్వాస విడిచారు.

# సత్తుపల్లి జి.ఎం ఆఫీస్‌కు గ్రీన్ సిగ్నల్

## - సి అండ్ ఎం.డి హామీ.





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి సింగరేణి కొత్తగూడెం ఏరియా జే.వి.ఆర్ ఓసి సందర్శించి వ్యూ పాయింట్ నుండి ప్రాజెక్ట్ పనితీరును పరిశీలించిన సత్తుపల్లి సింగరేణి అధికారులతో కలిసి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం. సింగరేణిలో 11 ఏరియాలలో ఎక్కడా లేనివిధంగా సత్తుపల్లిలో సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రావా నాకు సహకరించిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేసిన సింగరేణి సి అండ్ ఎం.డి బలరాం. సత్తుపల్లి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగులు , అధికారులు సమిష్టి కృషితో చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఉత్పత్తి సాధించినందుకు గాను శుభాకాంక్షలు తెలియజేసిన బలరాం. సత్తుపల్లిలో సింగరేణి 2005 లో 5 లక్షల టన్నుల ఉత్పత్తి ప్రారంభించి ప్రస్తుతం 114 లక్షల టన్నుల ఉత్పత్తి సాధిస్తున్న ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సత్తుపల్లి ఉద్యోగుల చిరకాల కోరిక సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమం మరియు పలు సమస్యల పరిష్కారాని కొద్ది రోజులలో సత్తుపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రారంభిస్తామని , ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యుల ఆరోగ్యం విషయమై డిస్పెన్సరీని అన్ని వసతులతో ఆధునికరిస్తామని తెలియజేసిన సి అండ్ ఎం.డి బలరాం. అదేవిధంగా సత్తుపల్లిలో నిర్మించిన సింగరేణి కాలనీని ప్రత్యేకంగా నేనే సందర్శిస్తానని తెలియజేశారు. అతి తొందరలో అన్ని సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి సంస్థ పురోభివృద్ధికి , సంస్థ మనగాడికి ఉద్యోగుల పాత్ర కీలకమని తెలియజేశారు. సింగరేణి సంస్థను కాపాడుకునే బాధ్యత మనందరి పైన ఉందని తెలియజేశారు. భవిష్యత్తులో సింగరేణి సంస్థ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా , రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఉద్యోగులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షలెం రాజు , జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ ప్రహ్లాద్ , కిష్టారం మోసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు , ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు , జే.వి.ఆర్ ఓసి మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావు , కిష్టారం ఓసి మేనేజర్ రామకృష్ణ , సీనియర్ పి.ఓ దేవదాస్ , అధికారులు దుర్గాప్రసాదరావు , రమాకాంత్ , గిద్ద రాజు , భాస్కరరావు , అఖిల్ , విక్రమ్ బాబు , గోవిందు ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులు సముద్రాల సుధాకర్ , నరసింహారావు , ఐ.ఎన్.టి.యు.సి ప్రాతినిధ్య సంఘం నాయకులు నాగ ప్రకాష్ , రామారావు ఇతరులు పాల్గొన్నారు.

## సంగెపు లక్ష్మీ హారతి నిఅభినందించిన: కట్లరంగారావు & వజినేపల్లి చక్రవర్తి





**వైరాసూర్యమేజర్ న్యూస్::**

వైరా మున్సిపాలిటీకి చెందిన సంగెపు లక్ష్మీ హారతి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో మల్టీ జోన్ వన్ లో 129 వ ర్యాంకు సాధించడం పట్ల వారి నివాసంలో ఆమెకు శాలువాతో సత్కరించి స్వీటు తినిపించారు. గ్రూప్ వన్ ఫలితాల్లో వైరా పట్టణం పేరును చిరస్థాయిలో నిలిపారని, సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి ఎంతో కష్టపడి చదివి ఈ ఉన్నత స్థాయికి చేరుకోవడం బలహీన వర్గాలకు చెందిన సంగెపు లక్ష్మీ హారతి అభినందనయం అని పేర్కొన్నారు. ఆమెను అభినందించిన వారిలోవజినేపల్లిచక్రవర్తి, మాదినేని రామనారాయణ, కట్ల శ్రీకాంత్, కట్ల సంతోష్, కట్ల వేదిత సైన, కట్ల సంజీవ్ పార్థ తదితరులు ఉన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ సద్గురు ఫౌండేషన్ చలివేంద్రం ప్రారంభం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 1)మండల కేంద్రంలోని శ్రీ సద్గురు ఫౌండేషన్ పెద్దమ్మతల్లి సత్సంగం ఆధ్వర్యంలో కారేపల్లి లోని బస్టాండ్ సెంటర్లో మంగళవారం ప్రారంభించారు. సద్గురు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వీరభద్రం ఆదేశాల మేరకు కారేపల్లిలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సంస్థ ప్రధాన కార్యదర్శి కొప్పురావూరి భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గురుభక్తులు కావాలని, గురు బోధనలతో జీవన విధానం మెరుగుగా సాగుతుందన్నారు. భవిష్యత్తులో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరపు సాయి భరత్, ఎర్ర నరసింహారావు, చిన్ని శ్రీనివాసరావు, సూర్యదేవర వెంకటేశ్వరరావు, ఆమంచి బిక్షపతి, చౌడవరపు రమేష్, వడ్డే సాయికిరణ్, సురేష్ బాబ్, మైలవరపు లావణ్య, చౌదవరపు కవిత, ఓరుగంటి మాధవిలత, మంజుల బాబ్, ఊర్మిళ బాబ్, కొమ్ము లలిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ ర్యాంకర్‌కు ఘన సన్మానం



**వైరాసూర్యమేజర్ న్యూస్::-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో వైరా మండల పరిధిలోని స్నానాల లక్ష్మి పురం గ్రామానికి చెందిన సంగెపు వెంకటేశ్వర్లు, కవిత కుమార్తె సంగెపు లక్ష్మి గ్రూప్ వన్ ఫలితాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి 129 వ ర్యాంకును సాధించింది. మల్టీ జోన్ వన్ లో 69వ ర్యాంకును సాధించింది .ఈ సందర్భంగా స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అమ్మిక రామారావు, చుండూరు రవి, దురుపల్లి శీను, కోటూరి వెంకటేశ్వర్లు, దురిశెట్టి గోవిందరావు, సంగెపు పెద్ద నరసింహారావు, వెలనాటి నాగరాజ్ తదితరులు లక్ష్మిని ఘనంగా సన్మానించారు. సంగెపు లక్ష్మి రానున్న రోజుల్లో అత్యున్నత స్థానాలకు ఎదిగి తమ గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం

### -సన్న బియ్యం పంపిణీ లాంఛనంగా ప్రారంభం

### -అన్ని గ్రామాల్లో సన్న బియ్యం సంబురాల వాతావరణం





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

పేదోళ్లకు కడుపునిండా తిండి పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమం మంగళవారం మండల వ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభించారు. దీంతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సన్న బియ్యం సంబురాల వాతావరణం నెలకొంది. మండలంలోని ముష్టికుంట గ్రామంలో తహశీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ స్థానిక చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు. ఆహార భద్రత కార్డులోని లబ్దిదారులందరికీ ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేశారు. మండలంలోని బోనకల్ తోపాటు అన్ని గ్రామాలలో చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతోనే కడుపునిండా తిండి పెట్టే కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. 3.10 కోట్ల మందికి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తూ ప్రజా ప్రభుత్వం పేదల పక్షపాతిగా మరోసారి నిరూపించుకుందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మునుముందు మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంధం నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, మండల కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, భూక్య సైదా నాయక్, బిపి నాయక్, భాగం నాగేశ్వరరావు, పాసం గులపాటి కోటేశ్వరరావు,బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, భాగం పాపారావు, సూర్యదేవర సుధాకర్ బాబు, యార్లగడ్డ కృష్ణయ్య, గంగాధర్, గంగుల శ్రీను, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగాల రామారావు, గిర్ధావర్ మైథిలి, డీలర్లు బంధం అచ్చయ్య, మోర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో సీపీఐ(ఎం)నాయకుల అరెస్టు..

### -నిరంకుశ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. సీపీఐ(ఎం)




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 1) హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల విక్రయాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) చేపట్టిన ధర్నా భగ్నం చేయటానికి ప్రభుత్వం కారేపల్లి మండలంలోని సీపీఐ(ఎం) నాయకులను మంగళవారం తెల్లవారుజామునే అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తీసుకవచ్చింది. హైదరాబాద్ తరలిపోకుండా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు బానోత్ బన్సీలాల్, తలారి దేవప్రకాష్,ముక్కా సీతారాములు, తేజావత్ చందర్‌లను స్టేషన్‌లో నిర్బంధించారు.ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్శిటీ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోని అమ్మకానికి పెట్టిందన్నారు.యూనివర్శిటీ కి చెందిన 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టటాన్ని నిరసిస్తూ విద్యార్థి సంఘాలు చేస్తున్న పోరాటాని సీపీఐ(ఎం) సంఘీభావం ధర్నా పూనుకొగా దానిని నిరంకుశంగా అణిచివేసే చర్యలను పోలీసులను ఉపయోగించి చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాపాలన అంటూ ప్రజలను నిర్బంధాలు పాలు చేస్తుందని విమర్శించారు.నిరంకుశంగా వ్యవహరించిన గత పాలకులు, ప్రజల చేతిలో చావుదెబ్బతిన్నారని, అదే రీతిలే వ్యవహరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి గతం పునరావృత్తం అవుతుందని హెచ్చరించారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే అరెస్టు చేయాలని, విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు నిర్బంధాలను సీపీఐ(ఎం)నాయకులు కొండబోయిన ఉమావతి, వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, గాసరి మల్లయ్య, కేసగాని ఉపేందర్, అజ్మీర శోభన్, వల్లభినేని మురళి, యనమగండ్ల రవి, పండుగ కొండయ్య, ఎండీ.ఇస్మాయిల్, కొత్తూరి రామారావు, అన్నవరకు కృష్ణలు ఖండిరచారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ వెంకన్న

**-సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం .**

**ఖమ్మం కార్పొరేషన్ సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం నగర 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ వెంకన్న పాల్గొని ప్రారంభించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమన్నారు . ఆహార భద్రతాకార్డులకు ఒక్కొక్కరికీ ఆరు కేజీలు , అన్నపూర్ణకార్డు లబ్ధిదారులకు పది కేజీలు , అంత్యోదయ కార్డు లబ్ధిదారులకు ముప్పై కేజీల చొప్పున అందించనున్నట్లు తెలిపారు . కావున డివిజన్ లో ఉన్న లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకాల వీరభద్రం , సుంకర సతీష్ వర్మ , జెట్టి లింగరాజు , కోండ్రు చైతన్య కుమార్ , అఫ్జల్ , ఆముదాల లక్మన్ , ఉప్పి రెడ్డి , బాశెట్టి నాగేశ్వరరావు , గాడుదల వెంకటేష్ , గంగరబోయిన రవి , బొడ్డు శ్రీను , బొడ్డు వెంకన్న , వీర్ల రమణ , ఆటో కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు ఉగాది కానుక సర్కారు సన్న బియ్యం

**- ఏఎంసి డైరెక్టర్ వినుకొండ కృష్ణ.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యాన్ని వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ వినుకొండ కృష్ణ సదాశివుని పాలెంలో మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలంలోనే నిరుపేదలకు కావలసిన సంక్షేమ పథకాలు,మాట ఇచ్చిన ప్రకారం అమలు చేస్తున్నారని, గతంలో నిరుపేదలకు సర్కార్ బియ్యాన్ని, సన్న బియ్యం అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికె దక్కిందని, డాక్టర్ మట్టా రాగమయి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు తున్నారని, మంత్రులు బట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికి డోఖా లేకుండా ముందుకు సాగుతుందని తెలియజేశారు. నిరుపేదలకు సన్నబియ్యం ఇవ్వటం వలన ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు. అర్హత కలిగిన వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల నాగయ్య,చాట్ల లక్ష్మయ్య, దుబ్బాక చందు,ఆళ్ల సత్యనారాయణ,సగుర్తి వెంకటేష్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ ఏప్రిల్ 1 :**



మండల పరిధి చెన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల చెన్నూరు సొసైటీలో సోమవారం సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అందులో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దాన్యము దొడ్డు రకము క్వింటాకు రూ 2300 రూపాయలకు గాను సన్న రకము క్వింటాకు రూ 2320 రూపాయలకు గాను కొనుగోలు చేస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి రూప, ఏఈఓ, సొసైటీ డైరెక్టర్లు రావూరి వెంకటేశ్వరావు పాలెపు రామారావు గింజుపల్లి అర్జున్రావు కోలా చిన్న వెంకటేశ్వరరావు రైతులు మాదల వెంకటేశ్వరరావు రామిరెడ్డి పుల్లప్ప నలజాల మంగపతి కొడవటి వెంకటేశ్వరరావు సొసైటీ సీఈఓ దేవరపల్లి మురళీకృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాబోవు రోజులు ఎర్రజెండా వే...

**- సిపిఐ నేతలు మొహమ్మద్ మౌలానా, దండి సురేష్**

**- అట్టహాసంగా మద్దులపల్లి గ్రామ శాఖ మహాసభ**

**- ఏకగ్రీవంగా నూతన కమిటీల ఎన్నిక**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**








ఖమ్మం రూరల్ మండలంలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న కార్పోరేట్ విధానాలపై నిస్వార్ధంగా ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండాలని రాజకీయ విశ్లేషకులు, ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి లో గ్రామ శాఖ మహాసభను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత మద్దులపల్లి గ్రామంలో, మహాసభ వద్ద ఏర్పాటు చేసిన అరుణ పతాకాలను మొహమ్మద్ మౌలానా, దండి సురేష్ ఆవిష్కరించారు. అనంతరం శాఖా కార్యదర్శి రెంటాల శ్రీరాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు... 100 సంవత్సరాల క్రితం భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించినప్పటికీ ఏనాడు అధికారం పదవుల కోసం వెంపర్లాడలేదన్నారు. కేవలం పేద ప్రజల పక్షాన ఎర్రజెండా చేతబట్టి నాటి నుంచి నేటి వరకు పోరాడుతూ అజరామరంగా నిలిచిందన్నారు. కార్మిక, కర్షకతో పాటు పలు చట్టాలు సిపిఐ పోరాట ఫలితంగానే వచ్చాయన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా కేవలం బడా బాబుల కే అందుబాటులో ఉన్న బ్యాంకులను ప్రైవేటీకరణ నుంచి జాతీయం చేయడంలో కమ్యూనిస్టుల పోరాటమే ఉందన్నారు. కమ్యూనిస్టులకు ఎంపీ ,ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధి ,అధికారం అనే పదవులు అవసరం లేదని ఎర్రజెండా చేతబట్టి ప్రజల సమస్యలపై చేసే పోరాటమే అతి పెద్ద పదవి అన్నారు. ఈ సందర్భంగా మహాసభను నిర్వహించిన మద్దులపల్లి శాఖను ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో భాగంగా సిపిఐ శాఖ కమిటీ తో పాటు ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ మహిళా సమాఖ్య కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి , జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ ,మండల సమితి సభ్యులు వెంపటి సురేందర్, దండి రంగారావు, తేలపూడి రాము, షేక్ జానీ మియా,బానోతు గడ్డ, పాల్తియా శ్రీను, వెంపటి రాము, శాఖ నాయకులు కామేశ్వరరావు, ఆనంద్, వనపర్ల ఉపేందర్, కోతుల ప్రసాద్, ఉదరపు శ్రీను, బోలెద్దూ రాము, ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, యువజన సంఘం సభ్యులు వనపర్ల సాయి మధు, శేషి, తోట గుణశేఖర్, మిరియాల నరుణ్ తేజ్, అక్కినపల్లి దేవయ్య, రెబ్బ గొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జా కేసులో నలుగురి రిమాండ్

**-విచారణలో విస్తుపోయే నిజాలు.**

**-నిందితులపై లోతుగా విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగులోకి.**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**


FIRST INFORMATION REPORT

ఖమ్మం రూరల్ మండలంలో భూ కబ్జా కేసులో నలుగురిని ఖమ్మంరూరల్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఏదులాపురం మున్సిపాల్టీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్‌కు చెందిన మెట్టు అరుణకు ఏదులాపురం రెవెన్యూ పరిధిలోని బైపాస్ రోడ్ పక్కన ప్లాటు ఉంది. ఆ ప్లాటును ఏదులాపురం గ్రామానికి చెందిన ఏ పూరి శ్రీహరి, శివ అలియాస్ ప్రతాప్, వడ్లకుంట భుజంగరావు, ఇనుప నూరి చంద్రశేఖర్‌లు కబ్జాకు యత్నించారు. అంతేకాకుండా దౌర్జన్యంకు పాల్పడ్డారు. దీంతో వారిపై బాధితురాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు విచారణ చేపట్టి 308(5), 329(3), 324(4), 296(బి), 351(2), ఆర్‌డబ్ల్యు 3(5) ఆఫ్ బీఎన్ఎస్ యాక్ట్, 2023 సెక్షన్ల కిందకేసు నమోదు చేసి నలుగురినీ రిమాండ్‌కు తరలించారు.

**విచారణలో విస్తుపోయే నిజాలు...**

మెట్టు అరుణకు ఏదులాపురం రెవెన్యూ సర్వే నెంబర్ 215లో బైపాస్ రోడ్డు పక్కనే 363 గజాల ప్లాటు ఉంది. ఈ ప్లాటుపై అక్రమార్కుల కన్ను పడింది. ఎలాగైనా ఈ ప్లాటును కొట్టేయాలనే కుట్రకు తెరలేపారు. 217లో ఏదులాపురం గ్రామానికి చెందిన ఏపూరి రాములుకి ఎకరం మూడు కుంటల భూమి ఉంది. ఈ భూమిలో 2000 సంవత్సరంలో బైపాస్ రోడ్డు కింద మూడు కుంటలు పోగా ప్రభుత్వం నుండి పరిహారం కూడా పొందాడు. మిగతా ఎకరం భూమిని అంగోతు భీముడికి అమ్మాడు. ఇక వారికి అక్కడ ఎలాంటి భూమీ లేదు. 215 సర్వే నెంబర్‌లో ఉన్న ప్లాటును కొట్టేసేందుకు 25 ఏండ్ల తర్వాత రెవెన్యూ సిబ్బందిని ఏమార్చి రోడ్డు కింద పోయి ప్రభుత్వం నుండి పరిహారం పొందిన 217లో మూడు కుంటలకు మళ్లీ పాస్ బుక్‌ను రాములు కుమారుడు ఏపూరి శ్రీహరి పొందాడు. వెంటనే కన్వర్షన్ పొంది ఆ కాగితాలను అడ్డుపెట్టుకొని 215లో ఉన్న ప్లాటును కాజేసి కుట్రకు పాల్పడ్డారు. ఈ వివాదం, పోలీసుల విచారణ నేపథ్యంలో రెవెన్యూ సిబ్బంది వచ్చి సర్వే చేసి ఆ ప్లాటు 215లోనే ఉందని 217 కాదని సర్వే రిపోర్టు ఇచ్చారు. అసలు 217లో కూడా ఏపూరి శ్రీహరికి ఎలాంటి భూమీ లేదని పోలీసులకు రిపోర్టు చేశారు. దీంతో నిందితులను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. భూ కబ్జాకు పాల్పడడమే కాకుండా ఇలా పోలీసులను, రెవెన్యూ వాళ్లను పక్కదోవ పట్టించడానికి ప్రయత్నించి చివరకు అబాసుపాలయ్యారు. సదరు వ్యక్తులు గతంలో పలువురు భూమిపై తమ భూమేనని దౌర్జన్యంగా వ్యవహారాలు కనబరిచారు. ఇందులో భాగంగా చేసిన పలు తప్పుడు పనులపై పోలీసులు లోతుగా విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## సింగరేణి చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్‌కి శైలో బంకర్ బాధితుల వినతి

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలోని కిష్టారం,జలగం వెంగళరావు ఉపరితల గనులను సోమవారం సందర్శించిన సింగరేణి చైర్మన్ %ఒ% మేనేజింగ్ డైరెక్టర్ బలరాం (ఆర్.ఎస్.ఐ) కు శైలో బంకర్ కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు గత నెల 32 రోజులు నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేపట్టిన కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ , బీసీ కాలనీ వాసులు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ అంశంపై స్పందించిన బలరాం నాయక్ స్థానిక శాసన సభ్యురాలు, జిల్లా మంత్రులు సంప్రదిస్తున్నారని, త్వరలోనే తమ కాలనీలో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి బాధితులను ఆదుకునే దిశగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. కడారి మదీనా, మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి నాగేశ్వరరావు, పాలకుర్తి ప్రభాకర్ (మణి బాబు), వాడపల్లి సుందర్ రావు, పాలకుర్తి వెంకటేశ్వరరావు,వేము సందీప్, బరగడ నరేంద్ర, వాడపల్లి నాగమణి, అరుణ, కొత్త లక్ష్మి, రామాల నాగమణి, పాలకుర్తి సత్యనారాయణ,మారోజు మారేశ్వరరావు, కొక్కెర గద్ద నగేష్ పలువురు కమిటీ సభ్యులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం

## -సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి





సూర్య బ్యూరో /ఖమ్మం రూరల్ , ఏదులాపురం మున్సిపాలిటీ , నేలకొండపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పథకం మంగళవారం నుంచి ప్రారంభమైంది.

ఈ సందర్భంగా పాలేరు నియో జకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండా, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామాల్లో జరిగిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్ర మాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదా ులకు బియ్యం పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఉ ద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేదవాడు తృప్తిగా భోజనం చేయాలనే సదుద్దేశ్యంతో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని పేర్కొన్నారు.

# ప్రకటనలకే పరిమితమైన గత పాలకులు

## - సన్న బియ్యం ఇచ్చి చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం
## - సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- గత ప్రభుత్వం ప్రజలకు సన్న బియ్యం ఇస్తామని మాటలకే పరిమితమై మొండి చేయి చూపిందని, ఈ ప్రభుత్వం సన్న బియ్యం ఇచ్చి చూపిస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా మంగళవారం ఇల్లందు మండలం బాలాజీ నగర్ షాప్ నెంబర్ వన్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలు దొడ్డు బియ్యం, సన్న బియ్యం కు ఉన్న నిత్యాసన్నిగమనించాలన్నారు. కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తామని ప్రకటనలకే పరిమితమైతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలలలోనే ఆచరణలో చేసి చూపిస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై రూ.2,858 కోట్ల అదనపు భారం పడుతుందని, ఎంత భారం అయినా ప్రజల కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. సంక్షేమం,అభివృద్ధి సమపాళ్లలో అందించడం కాంగ్రెస్ వల్లే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఆర్ ఐ ముత్తయ్య, ఆర్ ఐ(సీస్) సోయం రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ సర్పంచ్ పాయం స్వాతి, మండల అధ్యక్షులు పులి సైదులు, రేషన్ డీలర్ శబరిష్, పి.ఈ.ఎస్.ఏ ఉపాధ్యక్షులు ఉపాయం ఆంజనేయులు, కాకాటి భార్గవ్, మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీను, చీమల మల్లేష్, పొడుగు రాంబాబు, సురపాక హనుమంతు, రుద్ర రామస్వామి, పాల సతీష్, లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
## -రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం (సూర్య బ్యూరో): రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఈబీసీ,మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు.చిన్న నీటి పారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 శాతం సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తు దారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటుదారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్బల సమూహ ధ్రువీకరణ మండల శాఖ కమిటీ ద్వారా జారీ చేసిన పత్రంతో పాటు ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేయాలని అన్నారు.లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడిగింపు

## -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం తేదీని రాష్ట్ర ప్రభుత్వం పొడిగించినట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాజీవ్ యువ వికాస్ పథకం ఈనెల 18వ తేదీ వరకు పొడిగించిందని ఈ అవకాశాన్నియువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ,ఈబీసీ/ ఈడబ్ల్యూఎస్ వర్గాల యువతకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన వారికి రూ. 50,వేలు నుండి రూ. 4లక్షల వరకు ఋణం లబిస్తుందని తెలిపారు. సబ్సిడీ శాతం ఎంచుకున్న పథకంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం తప్పనిసరి అని, అర్హత కలిగిన యువతీ యువకులు పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

# కాంగ్రెస్ కిసాన్ కేత్ రాష్ట్ర సమావేశానికి హాజరైన మహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- కిసాన్ కేత్ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ గాంధీభవన్లో జరిగిన కిసాన్ కేత్ సమావేశానికి జాతీయ కిసాన్ కేత్ కో ఆర్డినేటర్ మహ మ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలోని కిసాన్ కేత్ అధ్యక్షులు అందరూ సమావేశానికి హాజరయ్యారని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని రైతులను ఈ సంఘంలో చేర్చాల న్నదే సమావేశ ముఖ్య ఉద్దేశమన్నారు. ముఖ్యంగా ప్రాంతాలవారీగా లక్ష మందిని సభ్యులుగా చేర్పించాలని, రైతులు రాష్ట్రంలో ఎదుర్కొ ంటున్న సమస్యలను ఇందులో పొందుపరచాలని సమావేశం తీర్మానిం చిందని మొయినుద్దీన్ తెలిపారు.అనంతరం రాష్ట్రంలోని నియోజక వర్గాల వారీగా కమిటీలను వేయాలని, ప్రస్తుతం ఉన్న ఏ బ్లాక్ ,బి బ్లాక్ అధ్యక్షులను బాధ్యులుగా చేసి గ్రామ గ్రామాలు తిరిగి సంఘాన్ని బలోపేతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు సూచించినట్లు కాజా గౌస్ తెలిపారు.

# సన్న బియ్యం పథకం పంపిణీ ప్రారంభం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ మండలంలో మంగళవారం ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా మండల కేంద్రం లోని రేషన్ దుకాణంలో డిప్యూటీ తహశీల్దార్ ఈదర జగదీశ్వరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీతో కలిసి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరంగా మారిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీని గాలికి వదిలేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తూ పార్టీలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొప్పుల మధుసూదన్ రావు, సేల్స్ మెన్ బాలు నాయక్, నాయకులు చల్లా పుల్లయ్య, యాదాల వెంకటేశ్వర్లు, బొల్లికొండ సత్యనారాయణ, మహిళా నాయకురాలు బోడ పద్మ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ గ్యారంటీకి సమాధి

## -నిర్బంధలతో పాలన ఇదేనా కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీ?

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సీపీఎం,ప్రజా సంఘాల నాయకుల అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అపాలనుకోడం కాంగ్రెస్ ప్రభుత్వ ముర్కత్వానికి నిదర్శనం. ముందస్తుఅక్రమ అరెస్టులకు సీపీఎం జిల్లా కమిటీ ఖండన-నున్నా నాగేశ్వర్రావు తెలంగాణలో నిర్బంధాలు,అడ్డుగోడలు, అక్షలుండవు ,ప్రజలకు అరు గ్యారంటీలతో పాటు 7 వ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని గొప్పగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఆచరణలో తెలంగాణలో నిర్బందల పాలన కొనసాగిస్తున్నాది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా ఇలాగే వివరించిందని, నా వివరించడం వల్ల ప్రజలకు దూరమైందని గుర్తు చేశారు. వారిలాగా మీరు కూడా వ్యవహరిస్తే భవిష్యత్తులో ప్రజలకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రజాస్వామ్యంలో తమ సమస్యల్లో పరిష్కారం కొరకు నిరసనలు తెలియజేయటం ప్రజాస్వామ్య హక్కు, వాటిని పోలీసుల ద్వారా అణిచి వేయడం, నిర్బంధించడం సిగ్గుచేటు. ఇలా వ్యవహరించడంలో మీకు TRSకు తేడా ఏమిటని విమర్శించారు. హైదారాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ(HCU) చెందిన 400 ఎకరాల భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం రియల్ ఎస్టేట్ మాఫియా ప్రభుత్వం



లాగా వ్యవరిస్తున్నది. HCUలో ఉద్యమాలను, నిరసనలను, సమావేశాలను నిషేధిస్తూ ఉత్తర్వులివ్వడం, విద్యార్థులపై నిర్భందం ప్రయోగించడం,అక్రమ కేసులు పెట్టడం చేసింది. HCUభూములను కాపాడుకోవడం కోసంఈరోజు 1/4/2025 న సీపీఎం ఛలో యూనివర్శిటీ కి పిలుపునివ్వడం జరిగింది. ఖమ్మం జిల్లా నుంచి హైదారాబాద్ వెళుతున్న HCU, ప్రజా సంఘాల నాయకులను జిల్లా వ్యాప్తంగా ఈ రోజు తెల్లవారు జామున 3 గం.ల నుంచే ఇండ్లల్లకు వెళ్లి ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించడం జరిగింది. ఈ నిర్బందాలతో ప్రజా ఉద్యమాలను అణిచివెస్తు ,ప్రజల ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం చేసే కుట్రలను విరమించుకొవాలి. HCU భూముల అమ్మకాలను నిలిపివేయాలి,సంస్థకే భూములు అప్పగించాలి.

# హెచ్ సి యూ భూముల వేలాన్ని ఆపాలి

## -విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాన్ని అరెస్టులను ఖండిస్తున్నాం

## -కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూములను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. భూముల వేలాన్ని అడ్డుకున్న విద్యార్థులపై పోలీసులు పాశవికంగా దౌర్జన్యం చేయడం అరెస్టులు చేయడాన్ని కేవీపీఎస్ తీవ్రంగా ఖండించింది. అరెస్టు చేసిన విద్యార్థులను, ప్రజా సంఘాల నాయకులను బేషరతుగా విడుదల చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోందన్నారు కానీ నిలువ నీడ కోసం ప్రభుత్వ భూములలో పేదలు గుడిసెలు వేసుకుంటే ఆ గుడిసెలను తగులబెట్టి గుడిసెలు వేసుకున్న పేదలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఒడిగడితే ప్రజల ఆస్తులకు రక్షణ ఎక్కడ ఉంటుందని విమర్శించారు. తక్షణమే హెచ్ సి యు భూముల వేలాన్ని ఆపాలని అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను, ప్రజా సంఘాల నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం ద్వారా ఎస్ఎఫ్ఐ నాయకుడు నవీన్ మరికొందరు విద్యార్థులకు బలమైన గాయాలయ్యాయని చెప్పారు. తక్షణమే హెచ్ సి యూ భూముల వేలాన్ని ఆపాలని, హెచ్ సి యు భూముల అంశంపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, యూనివర్సిటీ విద్యార్థి, అధ్యాపక సంఘాలతో చర్చ జరపాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయాలనే ఆలోచన వెనక్కి తీసుకోవాలి

**- ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయటం దుర్మార్గపు చర్య.,- నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హక్కులు హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.**

**- మా పాలనలో నిర్బంధాలు ఉండవని ప్రగతి భవన్ కంచెలు తీసివేసి ఇప్పుడు ప్రజల మీదనే నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.**

**- తక్షణమే అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలి.,- 400 ఎకరాల భూమిని యూనివర్శిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి**

**- ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలోని నిర్మల్ హృదయ్ స్కూల్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం డిస్టి బొమ్మను దగ్నం చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర శాసనసభలో సి.ఎం.తప్పుడు ప్రచారం చేశారు. కార్పోరేట్ శక్తులకు భూములను అమ్మిన రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టింది. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసింది. ఎస్ఎఫ్ఐ నాయకులు ఎర్రం నవీన్‌ను అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు ఏక్కడ ఉన్నాడో చెప్పకుండా, ఫోన్ లాక్కోని అర్ధరాత్రి హించించి రిమాండ్ చేయటం, విద్యార్ధలపై నిర్బంధాన్ని ప్రయోగించటం, పోలీసు బలగాలతో యూనివర్సిటీని నిర్బంధించటం వంటి సంఘలనలకు నిరసనగా శాంతియుత కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే పోలీసులు అర్ధరాత్రి నుండి జిల్లాలలో ఎస్ఎఫ్ఐ నాయకులను 298 మందిని ఖమ్మం జిల్లాలో పలు మండల కేంద్రాలలో




నాయకత్వాన్ని ముందస్తు అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య. మా పాలనలో నిర్బంధాలు ఉండవని అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్ళి మరీ అరెస్టు చేయటాన్ని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటి ఖండిసస్తుంది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఇటువంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరు. ఈ అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ కోరుతుందనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు జిల్లా నాయకులు వినోద్, వినయ్, మనోజ్, లోకేష్, వెంకటేష్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురం ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సామూహిక సౌభాగ్య లక్ష్మి వ్రతములు నిర్వహించారు. మండపారాధనలతోపాటు మన్య సూక్త హెూమము నిర్వహించి స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాల తో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. అలివేలు మంగ పద్మావతి సమేతంగా గిరి ప్రదక్షణ చేసినారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్ రావు ,వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి , ఆలయ పర్యవేక్షకులు విజయ్ కుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ,ఉప ప్రధాన అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ, అర్చకులు రాజేష్ శర్మ ,భక్తులు తదితరులు ఉన్నారు.

# భారతి సేవలు అభినందనీయం



## - షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం (ఎ) లో వాచ్ మాన్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన చిన్నపొంగు భారతి సేవలు అభినందనీయమని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ కొనియాడారు. మంగళవారం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం (ఎ) ఖమ్మం నందు వసతి గృహ సంక్షేమ అధికారిణి నెల్లూరి విజయ అధ్యక్షతన జరిగిన చిన్నపొంగు భారతి పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ డైరెక్టర్ కస్తాలసత్యనారాయణ, టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ, 39సంవత్సరాలుగా సాంఘిక సంక్షేమ శాఖ లో వివిధ వసతి గృహాలలో విధులు నిర్వహించి ఎక్కడ కూడా చిన్న రిమార్క్ లేకుండా పనిచేయడం గొప్ప విషయం అన్నారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతి కుటుంబ భాద్యతలతో పాటు వసతి గృహ విద్యార్థుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. టీఎన్జీవోస్ జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, టీఎన్జీవోస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ లలిత కుమారి,జాయింట్ సెక్రటరీ రాధిక రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు కోడి లింగయ్య, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుబిక్కు,కార్యదర్శి వెంకట రమణ,వెంకన్న, మధిర ఏ ఎస్ డబ్ల్యూ ఓ కొత్త వేంకటేశ్వర రావు, వసతి గృహ సంక్షేమ అధికారులు,స్టాలిన్, మల్లారెడ్డి, వరలక్ష్మి, కోమలి, సిబ్బంది రాధ,ఈశ్వరమ్మ,కళావతి, పద్మ,శారద అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి శివాలయం జీర్ణోద్ధారణ కార్యక్రమము ప్రారంభం



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్: వైభవంగా లక్ష్మీ గణపతి హోమం, మండల కేంద్రమైన కామేపల్లిలోనిపు రాతన శివాలయాన్ని పునరుద్ధరణ కార్యక్రమాన్ని మంగళవారం లక్ష్మీ గణపతి హోమం తో ప్రారంభించారు సుమారు 150 సంవత్సరాల పూర్వం నిర్మించిన శ్రీ బాల త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయం (శివాలయం) పూర్తిగా శిధిలావస్థకు చేరడంతో భక్తులు గ్రామస్తులు దానిని పునర్ నిర్మించేందుకే పూనుకున్నారు దీనిలో భాగంగా ఈనెల 10వ తేదీన జీర్ణోదారణ కార్యక్రమం చేపట్టనున్నారు దీనిలో భాగంగా మంగళ వారం శివాభిషేకం విశేష పూజలు లక్ష్మీ గణపతి హెూమాన్ని వేద పండితులుబలగం భార్గవ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రక్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అనంతరం 10వ తేదీన జరిగే కార్యక్రమానికి భక్తులందరూ కుటుంబ సభ్యులతో తెల్లవారుజామున మూడు గంటలకే చేరుకోవాల్సిందిగా మరి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పూజారులు సాయి రామకృష్ణ నరసింహ శర్మ గోట్టుపర్తి శివాజీ దమ్ములపాటి శివాజీ బండి శ్రీనివాస్ రాందాస్ కృష్ణమూర్తి నాగేష్ రామ నరసయ్య తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ...



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:- ప్రజా పాలనలో ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్ర మం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధుర మార్కెట్ కమిటీ చైర్మన్ బందారు నరసింహా రావు, కాంగ్రెస్ కమిటీతో కలిసి మంగళవారం ఎర్రుపాలెంలో ఉన్న రేషన్ షాపు వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బందారు నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం సబ్సిడీని భరిస్తుందని, ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల వెంకట నరసయ్య, మల్లెల లక్ష్మణరావు,సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాస రావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జి. బాబురావు, యన్నం పిచ్చిరెడ్డి, సోషల్ మీడియా కార్యదర్శి అనుమకొండ. భార్గవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ భాష, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసరావు, నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ,పంబి.శివ, బుర్ర వెంకటనారాయణ,నంద్రు జనార్ధన్, దూపుకుంట్ల పుల్లారావు ,ఎస్ .ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ కిషోర్, దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, దేవరకొండ రవి, ఎస్.వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ ర్యాంకర్‌కు ఘన సన్మానం



వైరాసూర్యమేజర్ న్యూస్::- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో వైరా మండల పరిధి ,లోని స్నానాల లక్ష్మం పురం గ్రామానికి చెందిన సంగెపు వెంకటేశ్వర్లు, కవిత కుమార్తె సంగెపు లక్ష్మి గ్రూప్ వన్ ఫలితాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి 129 వ ర్యాంకును సాధించింది. మల్టీ జోన్ వన్ లో 69వ ర్యాంకును సాధించింది .ఈ సందర్భంగా స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అమ్మిక రామారావు, చుండూరు రవి, దురుపల్లి శీను, కోటూరి వెంకటేశ్వర్లు, దురిశెట్టి గోవిందరావు, సంగేపు పెద్ద నరసింహారావు, వెలనాటి నాగరాజ్ తదితరులు లక్ష్మీని ఘనంగా సన్మానించారు. సంగేపు లక్ష్మి రానున్న రోజుల్లో అత్యున్నత స్థానాలకు ఎదిగి తమ గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అత్యాచారయత్నం కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పు పై సుప్రీంకోర్టు స్టే

**-బాధితురాలి తరపున వాదించనున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్**

**- ఎయిడ్ ఎన్జీవో డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు**



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) 11 ఏళ్ల బాలిక వక్షోజాలను పట్టుకోవడం ఆమె పై జామా దారాన్ని విరగొట్టడం ఆమెను కల్వర్టు కిందకు లాగడం అత్యాచార ప్రయత్నం కాదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన వివాదాస్పద తీర్పుపై గౌరవ భారత సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. ఈ నిర్ణయం పిల్లల హక్కుల పరిరక్షణకు ఒక ముఖ్యమైన అడుగుగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు అభివర్ణించారు. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ దాఖలు చేసిన ప్రత్యేక లీవ్ పిటిషన్ను సుప్రీంకోర్టు అంగీకరించింది. బాధితురాలికి ప్రాతినిధ్యం వహించడానికి అనుమతి ఇచ్చిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ పిల్లల రక్షణ హక్కుల కోసం 416 జిల్లాల్లో 250 కి పైగా ఎన్జీవోల నెట్వర్క్ తో కలిసి పోరాడుతోంది యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తుందని దేశంలో ఒక్క ఆడబిడ్డ కూడా అన్యాయానికి గురి కాకూడదని అలాంటి వారికి ఈ అలయన్స్ అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు.పిల్లల హక్కుల పట్ల సర్వోన్నత న్యాయస్థానం ఎంత సున్నితంగా వ్యవహరిస్తుందో ఈ కేసు విషయంలో జోక్యం చేసుకోవడం ద్వారా మనకు అర్థమవుతుందని అలయన్స్ పిల్లల కోసం న్యాయపరమైన హక్కుల కోసం పోరాడుతుందని బాల్యవివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ వంటి నేరాలను నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.అలహాబాద్ హైకోర్టు నిర్ణయం పై స్టే విధిస్తూ సుప్రీంకోర్టు వారు ఈ తీర్పు షాకింగ్ అసమర్థమైనదని తీవ్రంగా వ్యాఖ్యానించిందని తెలిపారు ఈ కేసులో ముఖ్య విషయాలను ఆయన తెలియజేస్తూ ఈ తీర్పులో చేసిన కొన్ని పరిశీలనలు ముఖ్యంగా 21, 24, 26 పేరాలలో తీర్పు పూర్తిగా సున్నితత్వం లేకపోవడాన్ని గుర్తించారని, దాదాపు నాలుగు నెలల చర్చల తర్వాత ఇచ్చిన ఈ తీర్పు చట్ట విరుద్ధంగా అమానవీయంగా ఉందని ధర్మాసనం పేర్కొందని తెలిపారు. మూడున్నర సంవత్సరాలకు పైగా ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయబడలేదని , అధికారిక దర్యాప్తు ప్రారంభించకుండా మూడు సంవత్సరాలకు పైగా కాలయాపన జరిగిందని తెలిపారు . పేద, దుర్బలమైన బాల బాధితురాలికి ఈ సుదీర్ఘ నిష్క్రియాత్మకమైన , తీవ్రమైన అన్యాయం జరిగిందని గౌరవ న్యాయస్థానం గుర్తించిందని తెలిపారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ ఈ నేరాన్ని అత్యాచార ప్రయత్నంగా పరిగణించి నిందితులకు పోక్సో చట్టంలోని సెక్షన్ 376 తో కలిపి సెక్షన్ 18 కింద విచారణ కొరకు కోర్టు సమన్లు జారీ చేసింది. అయితే బాలిక రొమ్ములను పట్టుకొని బలవంతంగా కల్వర్టు కిందకు లాగడం దారిన వెళ్లేవారు వచ్చినప్పుడు పారిపోవడం సెక్షన్ 376/51 ఐపిసి కింద అత్యాచారం చేయడానికి ప్రయత్నించడం లేదా పోక్సో చట్టంలోని సెక్షన్ 376 ఐపిసి కింద అత్యాచారం సెక్షన్ 18 తో కలిపి నేరంగా నిర్ధారించడం సరిపోదని అలహాబాద్ హైకోర్టు అభిప్రాయపడింది. తత్పలితంగా ఈ అభియోగాన్ని పోక్సో చట్టంలోని సెక్షన్ 351 (బి)ఐ పి సి సెక్షన్ 9/10 తో కలిపి సవరించారు. సుప్రీంకోర్టు భారతీయ యూనియన్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం , కేసులో పాల్గొన్న అన్ని పార్టీలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ బాధితురాలి గౌరవం , హక్కులు కాపాడబడతాయని సుప్రీంకోర్టుపై తమకు న్యాయం ఉందని చట్టపరమైన చర్యలకు ఇప్పుడు నాయకత్వం వహిస్తుందని పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు తెలిపారు. బాలల సమస్యలను గుర్తిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డయల్ 100 లేదా 18001027222 కి ఫోన్ చేసి తెలిపి బాలల హక్కుల రక్షణలో ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి,దీవకొండ,బండి విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడుతో భేటీ



ఖమ్మం (సూర్య బ్యూరో): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుతో భేటీ అయ్యారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మంత్రి ఛాంబర్ లో మంగళవారం సాయంత్రం ఎంపీలు ఆయనతో సమావేశమై తెలంగాణలో విమానాశ్ర యాల ఏర్పాటుపై చర్చించారు.మామునూర్ (వరంగల్) విమానా శ్రయం పనులు మొదలు పెట్టి త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా కోరారు.నిజాం కాలంలో నిర్మించిన మామునూర్ నుంచి గతంలో విమాన సర్వీసులు నడిచాయని,ఇక్కడ నుండి తిరిగి విమానాలు ప్రారంభిస్తే వరంగల్, దాని పరిసర జిల్లాలకు చెందిన ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంత్రి రాంమోహన్ నాయుడుకు వివరించారు.అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపాన ప్రతిపాదిత విమానాశ్రయం ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిందిగా వారు మంత్రిని కోరారు.సింగరేణి సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు నవభారత్,ఐటీసీ, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ సహా పలు పరిశ్రమలు నెలకొన్నాయని,దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చేపోయే భక్తులకు ఇక్కడ ఏర్పాటు చేసే విమానాశ్రయం సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి నాయుడుకు బీఆర్ఎస్ ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు వివరించారు .అదేవిధంగా ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా కేంద్రాల సమీపాన ప్రతిపాదిత విమానాశ్రయాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందిగా ఎంపీలు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

# సంగిపు లక్ష్మీ హారతి ని అభినందించిన:- మార్నింగ్ వాకర్స్



వైరా -సూర్య మేజర్ న్యూస్:- వైరా మున్సిపాటీకిచెందినసంగిపులక్ష్మీహారతినిఅభినందించినారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో మల్టీ జోన్ వన్ లో 69 వ ర్యాంకు సాధించడం పట్ల వారి నివాసంలో ఆమెకు శాలువా కప్పి సన్మానించి అభినందించిన మార్నింగ్ వాకర్స్. వారిలో సయ్యద్ అన్వర్, నంబూరి వెంకటేశ్వరరావు, కొంగర కృష్ణారావు ధార్నా శేఖర్, జాలాది రామకృష్ణ, రాము, కుదురుపాక రామకోటి, వెంకన్న, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.90.50లక్షలు

**– మంత్రి పొంగులేటి చొరవతో సుడా నుంచి నిధులు మంజూరు**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఎద్దుల పురం మున్సిపాలిటీ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి సుడా నుంచి రూ. 90. 50లక్షల విడుదల అయ్యాయి. ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారులు ధృవీకరించారు. ప్రధానంగా వేసవి అధికంగా ఉండటంతో దానిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు సమస్య తలెత్తకుండా వాటి పరిష్కారం కోసం రూ. 50లక్షలు, మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడిన డివిజన్ల సుందరీకరణలో భాగంగా డివైడర్ల మధ్య మొక్కల ఏర్పాటుకు రూ. 15. 50లక్షలు, అదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని, భద్రతను దృష్టిలో ఉంచుకుని శానిటేషన్, ఎల్ఈడీ వీధిలైట్ల ఏర్పాటుకు రూ. 25లక్షల కేటాయింపు జరిగింది. ఇతర మున్సిపాలిటీలకు ధీటూగా ఏదులాపురం మున్సిపాలిటీని తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి విశేష కృషి చేస్తున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నిధుల విడుదల పై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

## 44 డివిజన్ లో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ

**–కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ పాలేపు విజయ వెంకటరమణ**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్** ఖమ్మం కార్పొరేషన్లో 44వ డివిజన్ పరిధిలోని రేషన్ దుకాణం షాప్ నెంబరు 21 నందు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టతమకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పథకం నిరుపేదలకు ఒక వరమని తెలిపారు . డివిజన్ లో అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు , మైనార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు .

## నిరుపేద కుటుంబానికి అర్థిక సహాయం...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...** మండలంలోని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ఆ నిరుపేద కుటుంబానికి సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య స్వంతంగా అర్థిక చేయూతను అందించారు. ఇటీవలే గుంజా ఆనంద్ మహేష్ అనే యువకుడు గ్యాస్ట్రో సమస్యతో అకస్మాత్తుగా మరణించారు. నిరుపేద కుటుంబం కావడం, కుటుంబానికి ఆధారమైన ఆ యువకుడు చనిపోవడంతో ఆ కుటుంబం దశదినకర్మకు చేసేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పెంద్ర అంజయ్య ఆ యువకుడు కుటుంబానికి ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించారు. యువకుడు కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన అత్మకు శాంతి చేకూరాలని, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపగాని వీరబాబు, కత్తి శ్యామ్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గ్రామస్థులు వల్లెపు సంగయ్య, వల్లెపు గోపయ్య, రాజు, వెంకట్రావు, గోపి వీరయ్య తదితరులు.

# సన్న బియ్యం పంపిణీ

- –రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుంది
- – సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం
- – త్వరలో 10 లక్షల రేషన్ కార్డులు
- – ప్రభుత్వంపై ప్రతిపక్షాల అసత్య ప్రచారం
- – లబ్ధిదారుల తిప్పి కొట్టాలి
- –ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** కాంగ్రెస్ ప్రభుత్వం పై, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అమలుపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని వారికి చంప చెల్లుమనిపించేలా లబ్ధిదారులు దీటుగా సమాధానం చెప్పాలని సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పెనుపల్లి మండలం ముత్తగూడెం, గణేష్ పాడు గ్రామంలోని రేషన్ షాపుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో ఒకటైన పేదవాడికి చౌక ధరల దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే రాగమయి సోమవారం ఘనంగా ప్రారంభించారు. పెనుబల్లి మండలంలో మొత్తం 28 రేషన్ షాపులకు గాను 17,132 రేషన్ కార్డులకు 6,636 మంది లబ్ధిదారులు ఉన్నారు. జిల్లావ్యాప్తంగా 748 రేషన్ షాపులకు 7,200 మెట్రిక్ టన్నులు సన్న బియ్యాన్ని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మ్యెల్యే రాఘమయి మాట్లాడుతూ.... రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే మాజీ సీఎం జనార్దన్ రెడ్డి మొదటగా ఆలోచన చేశారని తర్వాత ప్రభుత్వాలు రేషన్ బియ్యం పథకాలను ప్రవేశపెట్టి కొనసాగించాయని తెలిపారు. 10 లక్షల రేషన్ కార్డులు త్వరలో రాబోతున్నాయని రాష్ట్రంలో మొత్తం 90 లక్షల రేషన్ కార్డులకు సుమారు రూ. 8 వేల కోట్ల రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ఖజానాపై భారం అనుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రైతుల గురించి ఆలోచన చేయని గత ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు ప్రతిపక్ష నాయకులు చేస్తున్నారని లబ్ధిదారులే వారికి సమాధానం చెప్పాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారిం చిందని తెలిపారు. రాజు యువ వికాసం ద్వారా 5 లక్షల మందికి రుణాలు ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయా నంద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభు త్వం మీద భారం పడ్డ వెనకాడకుండా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. రేషన్ బియ్యం పక్కదారి మరల కుండా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు రేషన్ షాపుల వద్ద రేషన్ బియ్యం సరఫరాని పర్యవేక్షించాలని సూచించారు. ధనిక, పేద అనే వర్గం లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఒకే రకమైన బియ్యం తినాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. సన్న బియ్యం పంపిణి పట్ల పెనుబల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ కే. చందన్ కుమార్, ఎంపీడీవో అన్నపూర్ణ, డిటిసిఎస్ సిహెచ్ సత్యనారాయణ, సిఎస్ సి ఐ వి. నరేష్, ఆర్ ఐ జగదీష్, ఎస్సై కే. వెంకటేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, గూడూరు మాధవరెడ్డి, చీకటి రామారావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, భాగం నీరజ, రాజు బోయిన కోటేశ్వరావు, అలుగోజు చిన్నస్వామి, బాపిరెడ్డి, షేక్ కరిముల్లా, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, భూక్య ప్రసాద్, వంకాయలపాటి పవన్ కుమార్, దూదిపాళ్ల ప్రసాద్, వంగా దామోదర్, కర్రి కమలాకర్, శీలం వెంకటేశ్వర్ రెడ్డి, మిట్టపల్లి కిరణ్ కుమార్, వేముల కృష్ణారావు, దొంతు మాధవరావు, కావిడి శ్రీను, కావిటి సత్యనారాయణ, వంగ నిరంజన్, గోదా రాములు, ఇజ్జి గాని నాగయ్య, చిట్టి మోతు నాగేశ్వరావు, కేలోతు సురేష్ నాయక్, మల్లెల రాజా, గోదా చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడిన యోధుడు నాను

**–చీమలపాహాడులో మాలోత్ నాను వర్ధంతి ..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 1)పేదలపై పెత్తందారుల దాడులు, పైరవీకారుల అగడాలకు వ్యతిరేకంగా ప్రాణాలు ఫణంగా పెట్టిన పోరాడిన యోధుడు అమరజీవి మాలోత్ నాను అని కారేపల్లి మండల సీపీఐ(ఎం) కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. మంగళవారం చీమలపాడులో మాలోత్ నాను 47వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నాను చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా జరిగిన సభలో నరేంద్ర మాట్లాడుతూ పెత్తదారుల దాష్టికాన్ని ఎదురిస్తూ ప్రజలను చ్కైతన్యం చేస్తున్నాడని ఆక్కసుతో పెత్తదారుల చేతిలో హత్యకావించబడ్డారని తెలిపారు. నాను కుటుంబం పేదల అండగా ఉండే ఎర్రజెండాను నమ్ముకోని కొనసాగటం అభినందనీయమన్నారు. కేంద్రంలోని బీజేపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరపకుండా ప్రజలను కులం, మతం, ప్రాంతం పేరుతో భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ఏమి తీసిపోనట్లు ఆరు గ్యారంటీలు 420 హామీల అమలు చేయ కపోగా పర్సంటేజీల కోసం ప్రభుత్వ భూములను అమ్మకాని పెట్టిందని విమర్శించారు. రైతు రుణమాఫీ కాలేదు, రైతు భరోసా రాలే దని, నిరుద్యోగం పెరిగిపో తుందని, ఇందిరమ్మ ఇండ్లు పథకం ఎక్కడ వేసిన గొంగడి సామేతగా ఉందన్నారు. సన్న బియ్యం ఇస్తున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మిగతా నిత్యవసర వస్తువు కూడా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ వర్ధంతి సభలో పార్టీ మండల కమిటీ సభ్యులు యనమగండ్ల రవి, వజ్జా రామారావు, అజ్మీర శోభన్ బాబు, వల్లబోయిన కొండలరావు,ఎరిపోతు భద్రయ్య, మన్నెం బ్రహ్మయ్య, వాంకుడోత్ రామకోటి, నాను కుమారులు హనుమ, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 02 ఏప్రిల్ 2025

# భూ భారతి చట్టంతోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డ, ప్రజా ప్రభుత్వంలో భూ సమస్యలు లేని గ్రామాలే మా లక్ష్యం
- గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసమే 10,954 మంది జీపీఓల నియామకం
- మా ఆత్మగౌరవం కాపాడిన ప్రజా ప్రభుత్వానికి, జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డికి రుణపడి ఉంటాం
- జీపీఓల రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న 'భూ భారతి చట్టం'తోనే భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి అసలైన మార్గమని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం ఖమ్మంలోని ఎన్ ఎస్ పీ గెస్ట్ హౌస్ లో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు సారథ్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "భూ భారతి చట్టం" ను సమర్థవంతంగా నిర్వహించుకోవడానికి ప్రజా ప్రభుత్వం 10,954 గ్రామపాలన అధికారుల పోస్టులను మంజూరు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిస్థాయిలో రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని లచ్చిరెడ్డి అన్నారు. ప్రధానంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో పాటు భూ భారతి చట్టం-2025తో రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని లచ్చిరెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని సుమారు 70లక్షల మంది రైతులకు క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు సేవలందించేందుకు 10,954 మంది గ్రామపాలన అధికారుల పోస్టులను మంజూరు చేశారని తెలిపారు. పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలను మళ్లీ మాతృసంస్థలోకి తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని పూర్వ వీఅర్వోలు, వీఆర్ఏ ల కుటుంబాలలో వెలుగులు నింపారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల ఏర్పాటు, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టంతో పునరుద్ధరించుకున్నామని లచ్చిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన రెవెన్యూ శాఖను బలోపేతం చేసినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి లచ్చిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో జీఓ నం.317తో రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిన నేపథ్యంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం బదిలీలను చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకురావడం తెలంగాణ రాష్ట్ర అండతో రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఉద్యోగులకు అండగా నిలిచిందని అన్నారు. 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం, 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం ప్రస్తుత ప్రజాప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేసేలా ప్రభుత్వ పెద్దలతో ఒప్పించామని లచ్చిరెడ్డి తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు మాట్లాడుతూ.. గత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వీఆర్వోలు, వీఆర్ఏ లను అన్యాయంగా అర్ధరాత్రి లాటరీ పద్ధతిలో వివిధ శాఖలకు బదిపలీచేసి ఆత్మాభిమానం దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. లచ్చిరెడ్డి సారధ్యంలో వీఆర్వోలకు పూర్వవైభవం సాధించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు డీఎస్ వెంకన్న, మంగీలాల్, సర్వే విభాగం ఉద్యోగుల సంఘం నాయకులు బుచ్చయ్య, టిజిటీఏ ఖమ్మం, భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్, టీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహన్, టీజీటీఏ కోశాధికారి శ్రీనివాస్ శంకర్రావు, టిజీటీఏ రాష్ట్ర బాధ్యులు ప్రేమ్ కుమార్, టివిఆర్ఓడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షులు చీమల నాగేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి బంక కృష్ణ, వజ్జ రామారావు, కిషోర్ కుమార్, బాలయ్య, వాంకుడోత్ వెంకటన్న, షేక్ జానీ మియా, పద్దం వెంగళరావు, పాయం వెంకటేశ్వర్లు, హైమత్, బంక భాస్కర్, బాలరాజు, శాంతారావు, ఆర్. వెంకటేశ్వర్లు, నక్క భాస్కర్, కె పాపయ్య పాల్గొన్నారు.

# రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలకు..

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కి ఆహ్వానం

- ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కు ఆహ్వాన పత్రం అందజేత



**ఖమ్మం సూర్య బ్యూరో:**

శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా.. పొంగులేటి యువసేన కమిటీ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జీళ్ళ చెరువులో ఈనెల 3వ తేదీ నుంచి నిర్వహించనున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలకు.. విచ్చేయాల్సిందిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో.. నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆహ్వాన పత్రం అందజేశారు. ఎంపీ .. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉండడంతో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి దృష్టికి.. ఈ విషయాన్ని తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో.. టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పాపా నాయక్, పొంగులేటి యువసేన కమిటీ, కబడ్డీ పోటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన: కార్పొరేటర్

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఖమ్మం నగర 42వ డివిజన్ నిజాంపేట్ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశనుసరం స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరం అని అన్నారు. డివిజన్ లో రేషన్ కార్డు దారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల అప్పన్న హస్తం గాఆకలి పస్తులు ఉండకుండా కనీవినీ ఎరగని సంచలనాత్మక నిర్ణయం తీసుకొని భారత దేశంలోనే గర్వించదగ్గ నిర్ణయం పేదవాడికి బియ్యం ఫ్రీగా ఇచ్చేందు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ షాప్ లో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా,సమాద్, గౌస్,మెహబూబ్,కుమ్మరి నరేష్, నాని,షౌకత్,రమేష్, రాజి,రమాదేవి, నసీమా,అమల,మౌనిక,భూమిక, పాల్గొన్నారు........

# నగరంలో సన్న బియ్యం సంబరం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా పేదల కొమ్ముకాచే ప్రభుత్వంగా మరోసారి నిరూపితమైంది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు నుండి చౌక దుకాణాలలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది అందులో భాగంగా మంగళవారం 46 డివిజన్లోని రెండవ నెంబరు మరియు 50వ నెంబరు రేషన్ షాపుల్లో కాంగ్రెస్ నాయకులు రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పేదలకు సన్నబియ్యం ఏ విధంగా ఇవ్వగలుగుతాం అని ఆలోచన చేసి రాష్ట్రంలోని రైతులంతా సన్న బియ్యం పండించగలిగితే రేషన్ షాపుల్లో పేద ప్రజలందరికీ కూడా సన్న బియ్యం అందించగలమని ఆలోచన చేసి రైతులంతా సన్న బియ్యం పండించే విధంగా పండిన బియ్యానికి మద్దతు ధర ఇస్తూనే భువనసుగా బోనస్ గా క్వింటాలకు 500 పటం ఇవ్వటం ద్వారా రాష్ట్రంలో సన్నబియ్యం మరింత ఉత్పత్తి అయ్యేలా రూపకల్పన చేసిన ఘనత తుమ్మల గారికి దక్కుతుందని ఇటువంటి అతిశయోక్తి లేదు. ఆయన ఆలోచనలన్నీ పేద ప్రజల కోసమే అట్టడుగు బడుగు బలహీన వర్గాల కోసమే అని మరోసారి రుజువైంది ఈరోజు నగరంలోని ప్రతి రేషన్ దుకాణం ప్రజలతో కళకళలాడుతుంది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేద ప్రజల వెన్నంటే ఉంటుంది పేద ప్రజల కోసమే పనిచేస్తుందని చెప్పి చెప్పక తప్పదు ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య కురుమ సంఘం నగర అధ్యక్షులు దేవర వెంకన్న రజక సంఘ నాయకులు కుక్కిరేణి వెంకటేశ్వర్లు దెయ్యాల నాగేశ్వరరావుఅర్చన వెంకన్న బాల్ దే నాగేశ్వరరావు బర్మా వెంకటేశ్వర్లు జిల్లా బిక్షం తదితరులు పాల్గొన్నారు

# బహిరంగ సభను విజయవంతం చేయండి

### తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ లక్ష్మయ్య



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ఎస్టీ తెగలలో వర్గీకరణ డిమాండ్‌తో ఈనెల 17వ తేదీన ఆదివాసీ హక్కుల పోరాటసమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఇల్లందులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య పిలుపునిచ్చారు. మంగళవారం వేపలగడ్డ సమీపంలోని పగిడిద్దరాజు గద్దెల ప్రాంగణంలో ఆ సంఘం గుండాల మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ 1996 ఆగస్టు 6 వ తారీఖున తుడుందెబ్బ ఏర్పడిన దగ్గర నుండి ప్రధానమైన డిమాండ్ ఎస్టీ తెగలలో వర్గీకరణ జరగాలని డిమాండ్ తో ముందుకు వెళుతున్నదని అన్నారు. దేశ అత్యున్నత స్థానం, సుప్రీంకోర్టు 2024 ఆగస్టు 1 వ తేదిన ఎస్సీ, ఎస్టీ లలో వర్గీకరణ చేసుకోవచ్చు అని ఆయా రాష్ట్రాలకు పిలుపునిస్తూ జడ్జిమెంట్ తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు. నేటి వరకు కూడా ఎస్టీ వర్గీకరణ జరగకపోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా పాలకవర్గాలు ఎస్టీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్టీ వర్గీకరణ ప్రధాన డిమాండ్తో నిర్వహించబోయే ఈ బహిరంగ సభకు ఆదివాసి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపిడి వేంకటేశ్వర్లు, వట్టం కన్నయ్య ,పూనమ్ శ్రీను ,జిల్లా ప్రధాన కార్యదర్శి చింత వేంకటేశ్వర్లు,వజ్జ యర్రయ్య , సర్పపాక కిషనరావు మండల ప్రధాన కార్యదర్శి మోకాళ్ళ మహేందర్, ఉపాధ్యక్షులు కుంజ రామస్వామి, కుంజా సత్యం,జవ్వాజి జోషి కిరణ్ , శోభన్ బాబు , ప్రసాద్, రాజేందర్, అశోక్,జగ్గారావు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో చిత్తు బొత్తు ఆట పేలువురుపై కేసు

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రమైన టేకులపల్లి లోనిసమ్మక్క గద్దెల ఆపోసిట్ చేలలోకి వెళ్లే దారిలో వన్ రూపీ కాయిన్ తో చిత్తు బొత్తు ఆట ఆడుతున్న పలువు రు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన. టేకులపల్లి ఎస్ఐ. పోగుల సురేష్ కథనం ప్రకారం. మంగళవారం సమ్మక్క గద్దల సమీపంలో చిత్తు బొట్టు ఆట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో, సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా , కొందరు వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి ,ఆడుతున్న వారిని,టాస్క్ ఫోర్స్ %ఒ% టేకులపల్లి పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. 14 మంది, ఒక కారు, 9 మోటార్ సైకిల్స్ ని, రూ 60వేలు సీజ్ చేసి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మండల వ్యాప్తంగా రేషన్ షాపుల్లో ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని మంగళవారం చంద్రుగొండ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లోని రేషన్ షాపుల్లో ఆయా గ్రామాల పెద్దల సమక్షంలో తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఇకనుంచి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, టిడిపి, పార్టీలకు చెందిన నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# యుపిఎస్ విధానాన్ని అమలు చేయాలి

### టీజీఇజేఏసీ భద్రాద్రి జిల్లా చెర్మెన్ అమరనేని రామారావు





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల, పెన్షనర్ల (టీజీఇజేఏసీ) ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో డిమాండ్ ల అమలు కోరుతూ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో మంగళవారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా జె ఏ సి జిల్లా కన్వీనర్ అమరనేని రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో ప్రకటించిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. యుపిఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆగ్రహానికు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన సొసైటీ చైర్మన్ తుక్కానీమధుసూదన్ రెడ్డి



అశ్వాపురం సూర్య (మేజర్‌న్యూస్) - మండలపరిధిలోని మొండికుంట చౌక దుకాణంలో పిఏసిఎస్ అధ్యక్షుడు తుక్కాను మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో ఈ సన్న బియ్యం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 3 కోట్లు 10 లక్షల మందికి ఆరు కిలోల సన్న బియ్యం అందజేస్తుందన్నారు. దీనికోసం ప్రభుత్వ ఖర్చు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుందని, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పదకమన్నారు. అనేక మంది మిల్లర్లు, దళారులు పీడీఎస్ బియ్యాన్ని దోచుకుంటున్నారని, పేదవారికి దొడ్డు బియ్యం తినే అవకాశం ఉండకూడదు అని ఆయన అన్నారు.ఈ పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి, పేదవారికి అండగా నిలుస్తాం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మొండికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొండ బత్తుల ఉపేందర్, కందిమల్ల రాంరెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, నేలపట్ల రమణారెడ్డి, ముస్కు వీరారెడ్డి, చిట్యాల సత్యం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల్లో జెకె 5 ఎక్స్టెన్షన్ బ్లాక్ ప్రారంభం

### ఇల్లందు జిఎం కృష్ణయ్య



ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)- మరో రెండు నెలల్లో జెకె 5 ఉపరితల గని ఎక్స్టెన్షన్ బ్లాక్ ప్రారంభం కావచ్చునని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కృష్ణయ్య తెలిపారు. మంగళవారం జిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. ప్రస్తుతం జెకె 5 ఓపెన్ కాస్ట్ గనిలో బొగ్గు నిలువలు చివరి దశకు చేరుకున్నాయని, ఈగనికి అనుసంధానంగా ఎక్స్టెన్షన్ బ్లాక్ ప్రారంభమవుతుందని అన్నారు. అనంతరం జెకె 5 గనిలో పనిచేస్తున్న కార్మికులను ఎక్స్టెన్షన్ బ్లాకు బదిలీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇల్లందు ఏరియాలో అవసరం ఉన్న చోటుకు కార్మికులను, క్యాజువల్ లేబర్ను బదిలీ చేయక తప్పదని తెలిపారు.

### మార్చి నెల బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించిన జిఎం

ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో ఈ రోజు ఏర్పాటుచేసిన పత్రిక సమీక్షా సమావేశంలో మర్చి నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం కృష్ణయ్య వెల్లడించారు. మర్చి-2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 5.45 లక్షల టన్నులకు గాను 3.33 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 61 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 1.74 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.75 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వాం, ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.10 ఇల్లందు ఏరియా లో మొత్తం 3.58 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. మర్చి నెలలో 45 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటంచిన వార్షిక బొగ్గు లక్ష్యం 41.30 లక్షల టన్నులకు గాను 42.75 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 104 శాతంతో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానంలో నిలిచింది. రక్షణతో మరియు క్వాలిటీ తో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

# ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చెప్పిన 6గ్యారంటీలు అమలు చేయాలి



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - ఎన్నికల సమయంలో 100 రోజులలో 6 గ్యారంటీలలోని 13 అంశాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి 16 నెలలు అయినా గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం బి ఆర్ యస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు, నియోజకవర్గ ఇంచార్జి,మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు దమ్మపేట పోలీస్ స్టేషన్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పైన కేసులు నమోదు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆనాడు ఆరు గ్యారెంటీలు 100 రోజులలో అమలు చేస్తామని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతకాలతో కూడిన గ్యారెంటీ కార్డులను ప్రజలకు ఎరగా వేసి ఓట్లను దండుకున్నారన్నారు. హామీలు అమలు కాకపోగా రైతులు, సామాన్య ప్రజలను అష్ట కష్టాలు పెడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దొడ్డా రమేష్, మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, మండల నాయకులు రావుల శ్రీనివాసరావు, మాజీ కో ఆప్షన్ ఎంపీటీసీ బూడే, అబ్దుల్ జిన్న, నియోజకవర్గ విభజన విభాగ కార్యదర్శి యార్లగడ్డ శ్రీను, మాజీ సర్పంచ్ ఊయ్యాల చిన వెంకటేశ్వరావు, నాయకులు శీరాముల చక్రదరావు,కాసిని శ్రీను, కోర్స వెంకటేశ్వరావు, పాకనాటి శ్రీను, బండి ప్రసాద్,మద్దెల పుల్లారావు,సున్నం నరేందర్,తోలెం మల్లేశ్వరావు,వాడపల్లి ఆనంద్,మడిపల్లి పోలరావు, సుబ్బారావు, శేషాద్రి, శ్రీను,భూక్యా రాజు, రూపా రాంబాబు, తదితర్లు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసిన ప్రభుత్వంపై కేసు నమోదు చేయాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, ఎన్నికల్లో హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిన విధానాన్ని వ్యతిరేకిస్తూ పోలీస్ స్టేషన్ లో ప్రభుత్వంపై కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు మంగళవారం తెలిపారు.బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగ. కాంతారావు, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు టేకులపల్లి లో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల ప్రజలను మోసం చేసినందుకు, టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ కి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భానోత్ కిషన్ నాయక్ ,కుమ్మరి కిరణ్ కుమార్, శివ కృష్ణ నాయక్ ,మాలోతు పుల్ సింగ్ నాయక్, మహిళా అధ్యక్షురాలు రేణుక, చీమల సత్యనారాయణ, బాలాజీ నాయక్, శ్యాము ,మూడు బాలు ,యువ నాయకులు లాకావత్ వంశీ ,సురేష్ ,బానోతు నరేష్, బానోత్ వీరన్న ,మాలోత్ బాలు ,లచ్చు నాయక్, ముచ్చ జయరాజ్ ,భీమ్ జి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డిపై పోలీస్ స్టేషన్‌లో బిఆర్ఎస్ ఫిర్యాదు

### 420 హామీలు అమలు చేయకపోవడంపై ఫిర్యాదు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు 420 హామీలు ఇచ్చి ఆ హామీలను అమలు చేయకపోవడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలుకాని 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. లేని పక్షంలో ప్రజలను మోసం చేసినందుకుగాను ముఖ్యమంత్రిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల పార్టీ అధ్యక్షులు ధారా వెంకటేశ్వరరావు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, జిల్లా నాయకులు మేద మోహన్ రావు, రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు నరుకుల్ల వాసు, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేలోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు సురా వెంకటేశ్వర్లు, భూపతి రమేష్, చల్ల జానకి రాములు, మాజీ సర్పంచ్ పాండ్ల అంజన్ రావు, మాజీ ఉపసర్పంచ్ బానోత్ బాలు, రమేష్ నాయక్, యువజన నాయకులు బడికల శ్రావణ్ కుమార్, బాద్షా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వంకాయలపాటి బాబురావు, సీనియర్ నాయకులు ఓరుగంటి రాములు, హంజా, టేక్వేర్ల వెంకటన్న, అజ్మీర రమేష్, తిప్పనపల్లి యువజన నాయకులు యాకూబ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిపై కేసు నమోదు చేయాలి





### 6 గ్యారంటీలు 420 హామీలను చేసి మోసగించారు

### మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** 6 గ్యారంటీలు 420 దొంగ హామీలు చెప్పి రాష్ట్ర ప్రజలను మోసగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పై కేసు నమోదు చేయాలంటూ బిఆర్ఎస్ శ్రేణులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. 2023 తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆనాడు కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రెసిడెంట్ గా ఉన్న రేవంత్ రెడ్డి గద్దెనెక్కడం కోసం ఆరు గ్యారెంటీలు, 420 దొంగ హామీలతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 13 అంశాలను ప్రభుత్వం ఏర్పడ్డాక వాటిని విస్మరించి రాష్ట్ర ప్రజలను మోసగించారంటూ ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, హరిప్రియ, భారత రాష్ట్ర సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ లు తెలంగాణ తల్లి చౌరస్తా నుండి ఇల్లందు పోలీస్ స్టేషన్ వరకు నడుచుకుంటూ వెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ,పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా విస్మరించారని, ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా 15 నెలల సమయం గడుస్తున్న కూడా హామీలు అమలు చేయడంలో విఫలం కావడమే కాకుండా అసెంబ్లీ సాక్షిగా హామీలు అమలు చేయలేమంటూ చేతులెత్తేసిన మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. నేడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎమర్జెన్సీని తలపించేలా ఇందిరమ్మ పాలన కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుందని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే కేసులతో పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. ఆనాడు ఎన్నికల్లో కచ్చితంగా హామీలను నెరవేరుస్తామని ప్రమాణాలు చేసి నేడు గద్దెనెక్కిన తర్వాత హామీలు చేయలేమని ప్రజల్ని మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివెరి సత్యనారాయణ, లకావత్ దేవిలాల్ నాయక్, 11వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శ్రీను, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్ రావు, ఇల్లందు మండలం అధ్యక్షుడు శీలం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, ఇల్లందు మండలం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భావసింగ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ దాసం ప్రమోద్, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాత్రాల హరి కృష్ణ, రాచపల్లి శీను, సర్దార్ పాషా, నారపాక వసంతరావు, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, ఆదూరి రవి, కాసాని హరిప్రసాద్ యాదవ్, సనా రాజేష్, ఈదుల ముత్తయ్య, కావేటి రమేష్, సంద ప్రవీణ్, గడ్డి శ్రీను, పరికపెల్లి శీను, వార రమేష్, కందుల రఘువీరా రెడ్డి, మలుగుండు ఉపేందర్, సుందరగిరి శీను, ఇల్లందు మండల యువజన నాయకులు నీలం రాజశేఖర్ భూక్య సురేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఘాజి, పూదూరి లక్ష్మీనారాయణ, బోలా గోపి, నెమలి నిఖిల్, మునిగంటి శివ, రామ్‌లాల్ పాసి, రవికాంత్, మాజీ వార్డ్ కౌన్సిలర్లు, ఎలమందల వీణ, తోట లలిత శారద, సిలివేరి అనిత, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షురాలు, కడగల నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వడానికి ఎల్లవేళలా సిద్ధం

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)–గత 22 సంవత్సరాలుగా ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి పాల్వంచ కళా పరిషత్ సేవాసమితి ఆధ్వర్యంలో ఎంతో అట్టహాసంగా ఉగాది సంబరాలు నిర్వహించడం పలువురికి ఆదర్శంగా నిలుస్తుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ముమ్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని, వాటికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్న ఆయన మన సంస్కృతి సంప్రదాయాలు మరుగున పడుతున్న వేళ ఉగాది పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేయడం కొత్తగూడెం, పాల్వంచ ప్రజల అదృష్టమన్నారు. రాబోయే రోజుల్లో కళాకారులకు పెద్ద పీట వేసే విధంగా తను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. సనాతన ధర్మాన్ని మరియు సంప్రదాయాలను కాపాడటంలో ప్రతిఒక్కరు ముందుండాలన్నారు. ఈ సంవత్సరమంతా వ్యాపార అభివృద్ధిలో, అష్టఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికి శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. వేముల కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజుగౌడ్, డాక్టర్ సుధాకర్ బాబు, యుగేందర్ రెడ్డి, బుచ్చయ్య చౌదరి, రోషయ్య, లింగమూర్తి, మరియు పురప్రముఖులు, కళాకారులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఈద్గాలో మాజీమంత్రి పట్ల జరిగిన సంఘటన దురదృష్టకరం

### రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** "ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఈద్గా వచ్చి ముస్లిం సోదరుల మధ్య కూర్చున్న మాజీ మంత్రిని కొందరు ముస్లింలు అభ్యంతరం తెలపడంపై రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి మంగళవారం ఒకప్రకటనలో విచారం వ్యక్తం చేసారు. ఖమ్మం గొల్లగూడెం ఈద్గా ప్రార్థన సమయంలో మాజీమంత్రి పట్ల జరిగిన సంఘటన దురదృష్టకరమని, ముస్లిం సమాజంలో ఇలాంటివి ఎక్కడ జరగకూడదని కోరారు. హిందూ ముస్లింల పండుగలకి కులం మతం అడ్డురాదని ఇది కొన్ని ఏళ్ల నుంచి హిందూ ముస్లింల మధ్య స్నేహభావంతో సోదర భావంతో వచ్చి శుభాకాంక్షలు చెప్పటం ఎన్నో ఏళ్ళుగా ఆనవాయితీగా వస్తుందని కొంతమంది కావాలని రాజకీయం కోసం దిగజారి ముస్లిం సమాజంలో ఇలాంటి సంఘటనలు సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటివి భవిష్యత్తులో జరగకూడదని ముస్లిం మత పెద్దలు అన్ని విధాలుగా తగు చర్యలు తీసుకోవాలని నయీమ్ ఖురేషి కోరారు.

# గ్రామ నడిబొడ్డున ఆక్రమణకు గురైన రోడ్డు పరిష్కారానికి కలిసి రావాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాయం రామ నరసయ్య



**ఆళ్ళపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రం నడిబొడ్డున గ్రామంలోకి వెళ్లి సిసి రోడ్డును స్థానిక కాంట్రాక్టర్ ముక్తార్ పాష ఆక్రమించిన విషయం అందరికీ తెలిసిందేనని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముక్తార్ పాషా ప్రజలకు ఉపయోగపడే రోడ్డును ఆక్రమించడంతో కాంగ్రెస్ పార్టీ వాస్తవాలతో తీర్పు చెప్పడంతో ముక్తార్ పాష ఆదివాసి నాయకులను, తుడుం దెబ్బ నాయకులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేయడం. సరైంది కాదని ప్రజలకు అవసరమైన ప్రధాన కూడలిలో రోడ్డును ఆక్రమించుకోవడమే కాక పత్రికల్లో ప్రకటనలు చేయడం దురదృష్టకరమన్నారు. ఆక్రమణకు గురైన రోడ్డు సమస్య పరిష్కారానికి మూడో తారీకు గురువారం మండల కేంద్రంలోని ప్రజా సమక్షంలో వాస్తవంగా రోడ్డు ఉన్నదా లేదా అనేది స్థానిక ప్రజలే నిర్ణీతలుగా వ్యవహరిస్తూ న్యాయం చెప్పాలని, ప్రజా సమక్షంలోనే ఆక్రమణ గురి అయిన రోడ్డును, స్వాధీనపర్చుకోవడం జరుగుతుందని ఈ విషయంలో ఇటువంటి కేసులు కైన మండల కాంగ్రెస్ సిద్ధంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలతో కొందరు పబ్బం కడుపుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రజా అవసరాలకు రాజకీయాలు చేయదని ఎన్నటికీ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటుందని అన్నారు. కులమతాలకతీతంగా స్థానిక ప్రజలందరూ తప్పక హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సమ్మయ్య, ముత్తిలింగం, మహమ్మద్ అతాహర్, శ్రీనివాస్, బుర్ర వెంకన్న, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సమిధన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సమిధన్ ముఖ్య కార్యకర్తల మీటింగ్ లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. సభని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు జై బాపు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమని ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. భారతదేశంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్మూలించే విధంగా తీసుకుంటున్న విధానాన్ని ఖండిస్తున్నామని బిజెపి ప్రభుత్వం కులాల మధ్య మతాల మధ్య వర్గాల మధ్య విభేదాలు రేపుతూ భారతదేశ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ,మాజీ సర్పంచ్ పోలెబోయిన తిరుపతయ్య , మాజీ ఎంపిటిసి బీజా రామనాదం నియోజకవర్గ యువజన నాయకులు మిట్టపల్లి నితిన్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, సీనియర్ నాయకులు ఏట్టి నరసయ్య, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

### దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలి

### మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు అశోక్




**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – మండల కేంద్రంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా మంగళవారం మండల పాస్టర్ల ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీని నిర్వహించడం జరిగింది.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన క్రైస్తవ మత బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల మండల పాస్టర్లు, సంఘస్తులు నిరసన వ్యక్తం చేస్తూ, తమ సంతాపాన్ని తెలిపారు మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు పరమ అశోక్ అధ్యక్షతన శాంతి ర్యాలీ నిర్వహించిన అనంతరం భగత్ సింగ్ సెంటర్లో నిర్వహించిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ, అగ్ని మినిస్ట్రీ సంఘ నాయకులు రేసు ఎల్లయ్య, బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవిలు పాల్గొని వారి సంతాపాన్ని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల రాజమండ్రి ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం యావత్ క్రైస్తవ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని వారి మరణం అనేక అనుమానాలకు తావుతీస్తుందని సమగ్ర విచారణ జరిపించి నిజాలు క్రైస్తవ లోకానికి వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ ప్రజాస్వామ్య లౌకిక దేశమని ఇక్కడ ఎవరు ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చు అలాగే ఎవరి మత బోధనలు వారు చేసుకోవచ్చు. ఎవరినైనా కించపరిచే విధంగా వ్యాఖ్యానాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప హత్య చేసే హక్కు ఎవరిచ్చారని, మనకు న్యాయస్థానాలు ఉన్నాయని, విధమైన హత్యల చర్యలు మంచివి కావని, ఇలాంటి వాటిని ప్రభుత్వాలు ప్రోత్సహించకూడదని, మతోన్మాదాన్ని అంతం చేయాలని, పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి పట్ల క్రైస్తవ సమాజం దిగ్భ్రాంతికి గురైందని, ప్రభుత్వాలు ఇట్టి మరణంపై సమగ్ర విచారణ చేసి, హత్య లేక ప్రమాదమా, నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని, అతని మృతి పట్ల కర్రలతో కొట్టినట్లు బూటు కాళ్ళతో కొట్టినట్లు గుర్తులు ఉన్నట్లు పరిశీలనలో తేలిందని, ఇలాంటి జరగకుండా ఒకవేళ అది హత్య అయితే నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఫెలోషిప్ అధ్యక్షులు పరమ అశోక్, ఉపాధ్యక్షులు డెవిడ్, ట్రెజరర్ జాషువా, సెక్రటరీలు జాన్ విక్టర్, ఆంధ్రయ, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, ప్రభుదాస్, ఆంధ్రయ్య, ఇమ్మానుయేలు, దానియేలు, కొర్నెలి, యోసేపు, రామూర్తి, కృపావతి, పాల్ రాజ్, ప్రభాకర్, యాకోబు, అకుల, శ్రీనివాస్ పాల్, జాన్ బాబు, జాన్ విక్టర్, కొర్నేలి, సంఘస్తులు సుధాకర్, గాడుదుల దాసు, నిట్ట దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## లంబాడ ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

### లావుడియా ప్రసాద్ నాయక్



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)**– లంబాడ ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ కోరారు.మంగళవారం ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన లంబాడ బిడ్డకు మంత్రి పదవి ఇవ్వాలని సేవలాల్ బంజారా సంఘం తరఫునుంచి ఈనెల 3వ తేదీన హైద్రాబాద్‌లో జరగబోయే దీక్ష కార్యక్రమానికి సేవాలాల్ బంజారా సంఘం ముఖ్య నాయకులు, గిరిజన లంబాడి నాయకులు, లంబాడీ రాజకీయ నాయకులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## సింగరేణి మహిళా డిగ్రీ,పీజీ కళాశాలకు పుస్తకాలను బహుకరించిన జీఎం(పిపి) సాయి బాబా



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**– సింగరేణి కాలరీస్ ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్ ప్లానింగ్) విధులు నిర్వహిస్తున్న సాయి బాబా అంతర్జాతీయ ప్రమాణికమైన పుస్తకాలు అనగా బౌతిక శాస్త్రం, విద్యార్ధి దశ నుండి ఆర్ధిక ప్రణాళిక, సంపద సృష్టి, ఈ విధంగా జీవితంలో ఉపయోగపడే అనేక పుస్తకాలు ను సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ పీజీ కళాశాల లైబ్రరీకి బహుకరించారు. ఈ పుస్తకాలను సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్, సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.శారద లకు మంగళవారం నాడు అందజేశారు. జనరల్ మేనేజర్ (పి పి)సాయి బాబా బృహత్ కార్యానికి సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కె.సునీల్ కుమార్ సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శారద అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకోని సింగరేణి అధికారులు ,ఉద్యోగులు, ఇతరలు తమ వద్ద ఉపయోగపడని పుస్తకాలని గ్రంథాలయానికి, పేద, మధ్యతరగతి విద్యార్థిలకు, బహుకరించాలని పిలుపునిచ్చారు.

## వెల్లివిరిసిన మతసామరస్యం







**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)** – రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని 22వ వార్డు యూత్ ఆధ్వర్యంలో, గణేష్ టెంపుల్ ఏరియాలో సేమియాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కుల,మతాలకు అతీతంగా ముస్లింలు ఎంతో ఘనంగా ప్రతి ఒక్కరికి వారి ప్రేమ అనే ఆతిథ్యాన్ని సేమియా రూపంలో ఇస్తూ తెలియపరిచారు. వచ్చిన ప్రతి వారికి అస్సలాము అలైకుం, ఈద్ ముబారక్‌లు చెప్పుకుంటూ చిరునవ్వుల కరచాలనాలు, ఆలింగనాలు, అలయ్ బలయ్ లు చెప్తూ వారి గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిధిగా పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, అందుకు పండుగలు దోహదపడతాయన్నారు. అనాది నుంచి మాతారసమరస్యానికి వేదికగా, ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా కొత్తగూడెం నియోజకవర్గం నిలుస్తోందని, పండుగలన్నీ కులమాతలకతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటడం హర్షణీయమన్నారు. భిన్న మతాలు, విభినన్న కులాల సమ్మేళనమే భారత దేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకార్త్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనదని, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృతమవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఉర్దూ ఘర్ చైర్మన్ నయుం ఖురేషి. ఉర్దూ ఘర్ మాజీ కో ఆర్డినేటర్ ఎండి యాకూబ్ పాషా, 22వ వార్డు మాజీ కౌన్సిలర్ మసూద్, యాకుబ్ పాషా,సాదిక్, హైమద్, ఇసుబ్, ముజ్జు,జహీర్,అన్వర్ పాషా, ఎండి అన్వర్, ఇర్ఫాన్ అలీ, 22వ వార్డు యూత్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదు



### బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు పాయం నరసింహారావు ఎస్.కె బాబా

### వంద రోజుల్లో అమలు చేస్తామని 15 నెలలు గడిచిపోయిన వాగ్దానాలు నెరవేర్చలేదు.

### ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పై కేసు నమోదు చేయాలి

**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)**– బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు, కేంద్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు పిసిసి ప్రెసిడెంట్ గా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు సీఎల్పీ లీడర్ గా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అమలుగాని 6 గ్యారంటీ కార్డుల మీద సంతకాలు పెట్టి, ప్రజలకు పంచి వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చి 15 నెలల గడుస్తున్నా హామీల అమలు చేయడంలో విఫలమయ్యారని, టిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు పాయం నరసింహారావు ఎస్ కె బాబా అన్నారు. ఈ మేరకు ప్రజల్ని మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పై కేసు నమోదు చేయాలని అళ్ళపల్లి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో దరఖాస్తు సమర్పించారు.అనంతరం టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు కార్యదర్శి ఎస్కె బాబా మాట్లాడుతూ అమలుకు సాధ్యం కానీ హామీలతో ప్రజలను ప్రలోభ పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని, వంద రోజుల్లోనే తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి 15 నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ హామీలు అమలు చేయకపోగా బడ్జెట్ లేదంటూ కుంటి సాకులు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు. ఉకే భద్రం ప్రచార కార్యదర్శులు గుమ్మడి నరసింహారావు. నరేడ్ల ప్రవీణ్. కోశాధికారి.యండి అదమ్. కోపరేటివ్ చైర్మన్ గోగ్గేల రామయ్య మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, మాజీ కార్యదర్శి సయ్యద్ ఆరిఫ్ సర్పంచులు కొమరం శంకర్‌బాబు, పాయం వెంకట్ నారాయణ, ఎస్సీ సెల్. మండల అధ్యక్షులు వేమూరి రాంబాబు, మండల నాయకులు గోగ్గేల లక్ష్మయ్య, తాటి నాగేశ్వరరావు, గోగ్గేల పాపారావు,కిషోర్ బాబు, సుధాకం, బాబురావు, బాబు, ఊకే రామయ్య, రవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం




### మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు

### ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంతుల పై వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**– ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంతుల పై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిరసనగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫిర్యాదు చేసారు.అనంతరం వనమా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అమలుకాని 420 హామీలను రేవంత్ రెడ్డి ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దాన నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ప్ర భుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. హెచ్ సియు భూములను అక్రమంగా అర్ధరాత్రి పూట బుల్డోజర్లతో ఖాళీ చేయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించారు. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, రుక్మందర్ బండారి, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ సర్పంచ్ ఆంగోత్ మోతి, సాగర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు బత్తుల మధు చంద్ బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ (సంపు), నాగబాబు, రాజేంద్రప్రసాద్, జానీ, తాండ్ర శీను, కరాటే శీను, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంత రాంబాబు, సీనియర్ నాయకులు తోట నాగేశ్వరరావు**



వైరాసూర్యమేజర్ న్యూస్::-
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాని నిరసిస్తూ సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ధర్నా నేపథ్యంలో వైరా పోలీసులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంత రాంబాబు,సీనియర్ నాయకులు తోట నాగేశ్వరరావు,పట్టణ కమిటీ సభ్యులు తోట కృష్ణవేణి లను తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేశారు. వైరా లో అరెస్టు సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంత రాంబాబు, సిపిఎం సీనియర్ నాయకులు తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు పోలీసులు అరెస్టు చేయడం సరికాదని అన్నారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి ప్రపంచంలో గుర్తింపు కలిగిన యూనివర్సిటీ , యూనివర్సిటీ భూములు రాష్ట్ర ప్రభుత్వం విక్రయం నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు ప్రజల అత్యంత అనందం గా జరుపుకునే ఉగాది పండుగ రోజున భూములు స్వాధీనం కోసం ప్రభుత్వం జెసిబి,ట్రాక్టర్లు పంపి సదును చేయడం తో విద్యార్థులు యూనివర్సిటీ భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్ని విక్రయం చేయవద్దు అని ఉద్యమం చేయడం తో విద్యార్థులు పైన అత్యంత క్రూరంగా దాడి చేసి అరెస్టు చేసి జైలుకు పంపారు అని ,వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని కోరారు.

## ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో హెచ్ సీయు భూములను పరిరక్షించాలి




ఖమ్మం (సూర్య బ్యూరో):
విలువైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.హైదరాబాద్ గచ్చిబౌలిలో నెలకొన్న సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని రాజ్యసభలో మంగళవారం సాయంత్రం మాట్లాడుతూ ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ భూముల్లో చెరువులతో పాటు అరుదైన వృక్ష సంపదతో పాటు పెద్ద సంఖ్యలో జింకలు,నెమళ్లు,పక్షులు ఉన్నాయని,ఇది జీవవైవిధ్యానికి నెలవుగా ఉందని ఎంపీ వద్దిరాజు వివరించారు.అత్యంత విలువైన ఈ భూముల్ని వేలం వేయవద్దంటూ విద్యార్థులు,అన్ని వర్గాల ప్రజలు అభ్యర్థిస్తున్నారని, వీటిని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై, మనందరిపై ఉందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
పెనుబల్లి మండల సిపిఎం నాయకులను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను వేలం వేయటాన్ని నిరసిస్తూ హైదరాబాద్ వెళ్లటానికి బయ లుదేరిన సిపిఎం కార్యకర్తలను అర్ధరాత్రి అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య అని సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించేటువంటి విలువైన హెచ్సీయూ యూనివర్సిటీ భూములను వేలం పెట్టడం అంటే తెలంగాణ విద్యార్థి లోకానికి తీవ్ర నష్టం అని అన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు జరిపే నిరసనకు సిపిఎం ఎస్ఎఫ్ఐ మద్దతు ప్రకటించింది. ఈ మద్దతుకు బయలుదేరిన సిపిఎం ఎస్ ఎఫ్ ఐ కార్యకర్తలను చిమట విశ్వనాథం, బెజవాడ సాయి శేషు, గుడిమెట్ల బాబు కార్యకర్తలను ప్రభుత్వం అప్రజాస్వామికంగా అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలను ఆపలేరని ఇప్పటికైనా ప్రభుత్వం యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపి విద్యారంగాన్ని రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూములను కాపాడటం కోసం తెలంగాణ ప్రజలందరూ ముక్తకంఠంతో ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించాలని కోరారు.

## ప్రభుత్వం కొలువుల్లో సత్తా చాటిన అన్నా చెల్లెలు

ఖమ్మం (సూర్య బ్యూరో):
పద్మజ ట్రైలర్ ఓనర్ జిలుగుమాడు గ్రామ వాస్తవ్యులు మున్నూరు కాపు ముద్దుబిడ్డ దేవిశెట్టి కృష్ణ ,పద్మ కుమారుడు కుమార్తె మున్నూరు కాపు ముద్దుబిడ్డలు దేవిశెట్టి ప్రవళిక గ్రూప్ 2లో కలెక్టరేట్లో మహిళా విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించినారు వారి సోదరుడు దేవిశెట్టి రాజేష్ బ్యాంకు ఉద్యోగాల్లో రెండు ఎల్, బి, బి ఎస్, పి ఓ మరియు ఎల్ పి పి ఎస్ క్లర్కు ఉద్యోగాలు సాధించినందుకు మధిర నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం తరఫున వారి ఇరువురికి అభినందనలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ మున్నూరు కాపు అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ మధిర టౌన్ అధ్యక్షులు నీలం వెంకటేశ్వర్లు మధిర మండల సెక్రెటరీ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు మధిర టౌన్ కార్యదర్శి దేవిశెట్టి కృష్ణ గుర్రం సురేష్ శ్రీపాలిశెట్టి వెంకటరావు లంకమలం నాగేశ్వరరావు వీరంశెట్టి కృష్ణారావు వీరంశెట్టి సీతారామయ్య ఇల్లూరి నవీన్ చెన్నం స్వామి ఆళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు



## ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి,దీవకొండ,బండి విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడుతో భేటీ



ఖమ్మం (సూర్య బ్యూరో):
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుతో భేటీ అయ్యారు.పార్లమెంట్ ప్రాంగణంలోని మంత్రి ఛాంబర్ లో మంగళవారం సాయంత్రం ఎంపీలు ఆయనతో సమావేశమై తెలంగాణలో విమానాశ్రయాల ఏర్పాటుపై చర్చించారు.మామూనూర్ (వరంగల్) విమానాశ్రయం పనులు మొదలు పెట్టి త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా కోరారు.నిజాం కాలంలో నిర్మించిన మామూనూర్ నుంచి గతంలో విమాన సర్వీసులు నడిచాయని,ఇక్కడ నుండి తిరిగి విమానాలు ప్రారంభిస్తే వరంగల్, దాని పరిసర జిల్లాలకు చెందిన ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంత్రి రాంమోహన్ నాయుడుకు వివరించారు.అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపాన ప్రతిపాదిత విమానాశ్రయం ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిందిగా వారు మంత్రిని కోరారు.సింగరేణి సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు నవభారత్,ఐటీసీ, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ సహా పలు పరిశ్రమలు నెలకొన్నాయని,దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చేపోయే భక్తులకు ఇక్కడ ఏర్పాటు చేసే విమానాశ్రయం సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి నాయుడుకు బీఆర్ఎస్ ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు వివరించారు.అదేవిధంగా ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా కేంద్రాల సమీపాన ప్రతిపాదిత విమానాశ్రయాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందిగా ఎంపీలు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

## 24 డివిజన్‌లో సన్నబియ్యం పంపిణీ







ఖమ్మం (సూర్య బ్యూరో):
24 డివిజన్ లో తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకం లో భాగంగా 24 డివిజన్ కార్పొరేటర్ , తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కమర్తపు మురళి ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు . ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు మరియు నగర కాంగ్రెస్ నాయకులు గంగిశెట్టి శ్రీనివాస్ , నాగటి చంద్రశేఖర్ , షేక్ గౌస్ , రేఖలక్ష్మణ్ , సూరపనేని సురేష్ , వరద వెంకన్న , పోలూరి నాగార్జున , యలమద్ది లక్ష్మి , స్వప్న , అనూష , విజయ తదితరులు పాల్గొన్నారు .